Regd. No. H-634 200719 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్ర జనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

సంపుటి 3 హైదరాబాద్, శుక్రవారం 13-6-1958 సంచిక 326

ఆంధ్ర జనత
గాంధీ భవన్, హైదరాబాద్
చందా వివరాలు
12 నెలలకు 24-00
6 " 18-00
3 " 7-00
వివరాలకు, మేనేజర్
ఆంధ్ర జనత

బంగారు, వెండి వస్తువులు, నగలు మీరు అమ్మదలచినగాని, లేక కొనదలచినగాని, నగరంలో ప్రఖ్యాతి గాంచిన, నమ్మకమైన మా షాపువద్దకు విచ్చేయండి.
ఎల్. బజ్‌రంగ్ ప్రసాద్ సంస్థ
జ్యూయలర్స్
గుల్జార్ హౌస్, చార్మినార్ రోడ్, హైదరాబాద్
ఫోన్: 5907
(Janisheed

అభివృద్ధిపథకాలనిర్వహణకుమార్గైడ్ లోన్‌కోట్లరుణాన్నేకరణ

రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం: ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 12

అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకుగాను మార్గైడ్ లోన్ 5 కోట్ల రూపాయల రుణాన్ని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించుకొన్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

రుణానికి సంబంధించిన నిబంధనలు, తదితర వివరాలన్నీ కొద్ది రోజుల్లో సిద్ధం చేయబడతాయని ఆయన అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ప్రస్తుతం ఉన్న అవసరం మొత్తం దాదాపు 100 కోట్ల రూపాయలు.

కిందటి సంవత్సరంఅయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలనుంచి ఎటువంటి రుణాన్నిగాని వసూలుచేయలేదు. కాగా పోతే పొదుపు ఉద్యమంద్వారా రాష్ట్రంలో దగినంత పెద్దముత్తాన్నే సేకరించినది.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు 196- ఎన్నికలపై కమ్యూనిస్టుల పగటి కలలు

హైదరాబాద్, జూన్ 12

1952 ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్ కేరళ మార్గాన్ని అనుసరించి అధికారాన్ని కమ్యూనిస్టులకు కట్టబెట్టుతుందా?

301 మంది సభ్యులతో కూడిన అసెంబ్లీలో కమ్యూనిస్టులు 40 మంది మాత్రమే ఉన్నప్పుడు ఈ ప్రశ్న వేయటం వింతగా కనబడక మానదు. అయినప్పటికి 1962 ఎన్నికలలో తమకు విజయం కలుగుతుందని కమ్యూనిస్టులు విశ్వసించడానికి హేతుబద్ధమైన కారణాలు లేకపోలేదు.

1955 ఎన్నికలలో కమ్యూనిస్టులు ఓడిపోయినప్పటికి 1952 లో వారికి లభించిన ఓట్లకంటె 1955 లో వారికి ఎక్కువ ఓట్లు లభించాయని భారత కమ్యూనిస్టు పార్టీవారు అంటున్నారు. 1952 లో వారికి 100కి 25 వంతులు ఓట్లు మాత్రమే లభించి ఉండగా 1955 లో 100 కి 31 వంతులు లభించాయి.

1962 లో తమకు విజయం కలుగుతుందనడానికి కమ్యూనిస్టులు ఈ క్రింది కారణాలు గూడా చెప్పుతున్నారు:

1955 ఎన్నికల తరువాత జరిగిన ఉప ఎన్నికలన్నిటిలోనూ కాంగ్రెస్‌కు లభించిన ఓట్ల సంఖ్య చాలా తగ్గింది. ప్రొద్దుటూరు కై ఎంపికలో 1955 ఎన్నికలలో కాంగ్రెసుకు 33.5 శాతం ఓట్లు లభించి ఉండగా ఈ ఉప ఎన్నికలో 13,420 ఓట్లు మాత్రమే లభించాయి. ప్రకాశంపంతులుగారి నియోజక వర్గమైన ఒంగోలులో కాంగ్రెస్ ఓడిపోయింది. ఇంకేగాక తెలంగాణా కై ఎలక్షన్‌లో కమ్యూనిస్టు అభ్యర్థికి, కాంగ్రెస్ అభ్యర్థికి మధ్య జరిగిన పోటీలో కమ్యూనిస్టు అభ్యర్థికి 2 వేల ఓట్లు హెచ్చుగా వచ్చాయి.

తెలంగాణ, ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో విజయవాడ, గుంటూరు, కాకినాడ, ఏలూరు, తెనాలి మొదలైన ముఖ్యపట్టణాల్లో కమ్యూనిస్టులు ఇతరులతో కలసి అధికారం హస్తగతం చేసుకున్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెసు అధికార కీర్యాపోటీ తీసుకొన్నది.

ఇదంతాకాక, 1955 నుంచి 1957 వరకు కమ్యూనిస్టు పార్టీలో అంతఃకలహాలు ప్రబలి ఉండెను. ఈ అంతఃకలహాలన్నీ సమసి పోయినవి, ఇప్పుడు కమ్యూనిస్టులందరు ఒకే త్రాటిమీదనడుస్తున్నారు. ఏకీకృతమైన నాయకత్వం ఏర్పడింది. పార్టీ కార్యక్రమాన్ని ప్రత్యామ్నాయాలలోనూ ఉత్సాహంతోను పాటించడానికి ఉపకరించాలాతోడ్పడుతుందని కమ్యూనిస్టులు అంటున్నారు.

కాగా పదవి, ఇటీవల సభ్యులను చేర్చడానికి ప్రయత్నం జరిగినప్పుడు ఇదివరకటికంటే ఇప్పటి సభ్యులు పార్టీలో చేరారని కమ్యూనిస్టులు అంటున్నారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం 27 వేల నుంచి 55 వేలవరకు పెరిగిందని వారు అంటున్నారు.

బదవడి, పార్టీకి 5 లక్షల రూపాయలు వసూలు చేయడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నించగా నూడు లేల రూపాయలే ఈ మొత్తం వసూలైంది. ఈ వసూళ్ళను పరిశీలిస్తే పెద్ద మొత్తాలను అరగా 10 రూపాయల నోట్లు, 100 రూపాయల నోట్లు ఇచ్చిన వారి సంఖ్య అతి స్వల్పమనీ, చిన్న నాణెములను లేదా ఒక రూపాయి నోట్లూ, రెండు రూపాయల నోట్లూ ఇచ్చినవారి సంఖ్య చాలా ఎక్కువ అని తేలగలదనీ కమ్యూనిస్టులు అంటున్నారు. ఈ మాటను పూర్తిగా అంగీకరించడానికి వీలు లేకపోయినా వారిలో కొంత సత్యం లేకపోలేదు. వారు వసూలు చేసిన మొత్తంలో విశేష భాగం రైతుల నుండి సేకరించడానికి ఎట్టి సందేహమూ లేదు.

ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు కాంగ్రెస్ మహా నాయ

(మిగతా 4వ పేజీలో)

లక్నోలో "జబ్బు సమ్మె" విరమణ

లక్నో, జూన్ 12

లక్నో పోస్టుమాస్టర్ ఆవరణలో ఆఫీసులలో గత మూడు రోజులలో జబ్బు దినాలనే మిషపై సెలవు దరఖాస్తులు పంపి పని ఎగర కొట్టిన ఉద్యోగులలో 700మందికి పైగా నేడు పనిలోకి వచ్చారు.

పోస్టుమెంటు సభ్యుల తీర్మానం మేరకు కొన్ని సవరణలతో వారు తమ "జబ్బు సమ్మె" ను విరమించారు.

చేనేత పారిశ్రామికులకు గృహ సౌకర్యాలు

రాష్ట్రంలో నాలుగుచోట్ల 340 ఇళ్ళను నిర్మించటానికి పథకం మంజూరు

హైదరాబాద్, జూన్ 12

చేనేత పారిశ్రామికుల నిమిత్తం రాష్ట్రంలో నాలుగుచోట్ల 13.34 లక్షల రూపాయల ఖర్చుతో 34 గృహాలను నిర్మించటానికి పథకాలు మంజూరు చేయబడినవి.

నిర్మాణానికి అయ్యేఖర్చు మొత్తాన్ని చేనేత సెస్ ఫండ్‌నుంచి ఏర్పాటుచేస్తారు. ఒక్కొక్క ఇంటికి 3,600 రూపాయలు ఖర్చుకాగలదు. ఇంటి నిమిత్తమై ఇచ్చే అప్పు 2,400 రూపాయలను 15 వాయిదాలలో తీర్చుటకుగాను చేనేత పారిశ్రామికుడు ఒక ఇంటిని పొందవచ్చు.

పై పథకాన్ని పురస్కరించుకొని పోచంపల్లిలో 100, జనగాంలో 100 మంగళగిరిలో 100, ఆలంపూరులో 40 ఇళ్ళు నిర్మించబడతాయి.

కాకినాడలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ

ప్రజల ఘన స్వాగతం

కాకినాడ, జూన్ 12

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ రాజమండ్రి నుంచి నిన్న దినం ఇక్కడికి వచ్చినప్పుడు పురప్రజల అయనకు ఘనస్వాగతం ఇచ్చారు. కాకినాడ మున్సిపాలిటీ తరపున, కాకినాడ వైద్య సంఘం తరపున సన్మానపత్రాలు సమర్పించబడినవి.

తను చదువుకున్నప్పటికి, ఇప్పటికి కాకినాడ పట్టణం చాలా మారిపోయిందనీ, మున్సిపాలిటీ వారు దాని ఇంకా మరింత అభివృద్ధి చేయటానికి కృషి చేయాలని జాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. తరువాత అయన నగరంలో కొత్తగా నెలకొల్పబడిన భగవద్గీత తెలుగు ప్రతులకు ప్రారంభోత్సవం జరిపారు.

సూయజ్ కాల్వ కంపెనీ నష్ట పరిహారంపై తుది ఒప్పందం

పారిస్, జూన్ 11

మూడు సంవత్సరాల క్రితం ఈజిప్టు జాతీయం చేసిన సూయజ్ కాలువ కంపనీ వాటాదారులకు వాగ్దానం చేసిన నష్ట పరిహారానికి సంబంధించి తుది ఒడంబడిక జరిగినట్టు ప్రపంచ బ్యాంకు నేడు ప్రకటించినది.

మానలీ జేరుకొన్న తర్వాత....

విశ్రాంతిగా ఒక రోజు

మానలీ, జూన్ 12

విశ్రాంతికై తిరిగి ఇక్కడికి వచ్చిన శ్రీ నెహ్రూ నిన్నటిదినం అంతటి చాలా ప్రశాంతంగా గడిపారు. ఉంటర్ విమానాశ్రయం నుంచి కారులో తన కుమార్తె ఇందిరా గాంధీ, మనుమలు రాజీవ్, సంజయ్‌లతో కలిసి శ్రీ నెహ్రూ నిన్న మధ్యాహ్నానికి ఇక్కడికి చేరుకొన్నారు.

ఉంటర్ నుంచి మానలీ వరకు రోడ్డు పొడుగునా 30 మైళ్లు స్త్రీలు, పురుషులు, పిల్లలు కారులుతీరి నిలబడి ఆయనకు స్వాగతం ఇచ్చారు. కులూలోయకు 12 మైళ్ల దూరంలో ఉన్న వాటాయిన్ అనే చిన్న పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు జానపద నృత్యాలు మొదలైనవి జరిపారు.

విశ్రాంతి భవనంలో కొంత సేపు సేదతీర్చుకొని టీ సేవించిన అనంతరం శ్రీ నెహ్రూ ఒక గంట పాటు కైటికి వెళ్ళి విహారం చేసివచ్చారు.

మరో 7 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు

భారత దేశానికి అందజేయటానికి అమెరికా ముందడుగు

న్యూఢిల్లీ, జూన్ 12

లోగడ ఇరుగు ఒప్పందాలతోపాటు భారతదేశానికి అదనంగా మరో 7 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అందజేయటానికి అమెరికా వాగ్దానం చేసినది; ఈ విషయంపై ఉభయ ప్రభుత్వాల మధ్య ఈ నెలాఖరులోగా జరుగవచ్చునని భావించబడుతున్నది.

నామినేషన్ ఉపసంహరణ

హైదరాబాద్, జూన్ 12

ఉపాధ్యాయుల నియోజక వర్గం నుంచి ఎగువసభకు నామినేషన్ దాఖలు చేసిన శ్రీ సయ్యద్ అజీముద్దీన్ నేడు దానిని ఉపసంహరించుకొన్నారు.

పార్టీ సంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధం

చెన్నారెడ్డి ప్రభృతుల రాజీనామాలపై ముఖ్యమంత్రి విమర్శ

హైదరాబాద్, జూన్ 12

ఆంధ్ర ప్రదేశ్ ఎగువసభ ప్రారంభ సమావేశం వచ్చే నెల రెండవ పక్షంలో జరగవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ విలేఖరులతో అన్నారు.

ఉభయ సభల సమావేశంలో గవర్నర్ ప్రసంగించగలరని కూడా శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

అసెంబ్లీ సభ్యుడైన వ్యక్తి ఎగువ సభ నాయకుడవటానికి రాజ్యాంగ రీత్యా అవరోధమేమీ లేదని ముఖ్యమంత్రి విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు.

ముఖ్యమంత్రి లేదా మరో మంత్రి ఎగువ సభ నాయకుడుగా వ్యవహరించవచ్చునని ఆయన అన్నారు. శ్రీమతి విజయలక్ష్మి అసెంబ్లీకి ఎగువ సభకు కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకుడుగా ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు. ఎగువ సభ సభ్యుడు కాకుండా ఆ సభానాయకుడైన వ్యక్తి వోటు చేయటానికి మాత్రం వీలులేదని ఆయన అన్నారు.

ఎగువసభ నాయకత్వం గురించి ప్రశ్నించగా ప్రస్తుతానికి కాసే ఎగువ సభ నాయకుడుగా కూడా వ్యవహరించవచ్చునని, అది రాజ్యాంగ విరుద్ధం కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. కొందాలు ముఖ్యమంత్రి శ్రీ భవాని ఉభయ సభలలోను నాయకుడుగా వ్యవహరిస్తున్న విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు.

అసెంబ్లీలో శ్రీ సుబ్రహ్మణ్యం సభానాయకుడుగా వ్యవహరిస్తున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు. శ్రీ ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా ఉండగా తాను సభా నాయకత్వం వహించిన విషయాన్ని కూడా ఆయన ఉదహరించారు. అయితే, ఎగువ సభ నాయకుడుగా మరొక మంత్రిని తాను నామినేట్ చేయవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ విషయమై విశేషంగా వేసిన మరొక్కని ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రాజగారిని సభా నాయకుడుగా ఎగువ సభకు పంపాలని మొదట్లో అనుకొన్నామనీ, అయితే ఏమంత్రిని అయినా

(మిగతా 4 వ పేజీలో)

నిప్పులు చెరుగుతున్న సూర్యుడు

వడదెబ్బవల్ల బీహార్‌లో ఇప్పటికి 250 మంది మృతి

పాట్నా, జూన్ 12

బీహార్‌లో వేసవి తీవ్రత నేటికి ఇంకా యథాప్రకారంగానే ఉన్నది. చెరువులు, బావులు, ప్రత్యేకించి గ్రామాలలో ఉన్నవి - చాలా భాగం ఎండిపోతున్నాయి. వడదెబ్బవల్ల గత ఆదివారంనుంచి నేటివరకు రాష్ట్రం మొత్తంపై మరో 18 మంది చనిపోయారు. వీరితో వడదెబ్బవల్ల బీహార్‌లో చనిపోయినవారి మొత్తం సంఖ్య 250 వరకు పెరిగినది. మరణాలు ఎక్కువభాగం నీట కొరతవల్ల సంభవిస్తున్నాయని చెప్పబడుతున్నది.

మృదులా సారాబాయి ఇల్లు సోదా

అనేక డాక్యుమెంట్లు పోలీసుల వశం

న్యూఢిల్లీ, జూన్ 12

ఢిల్లీ పోలీసులు ఈరోజున మృదులా సారాబాయి ఇంటిని సోదాచేసి అనేక డాక్యుమెంట్లను వశపరుచుకొన్నారు.

కాశ్మీర్ ప్రభుత్వాధికారుల ఆదేశాలను పురస్కరించుకొని ఢిల్లీ మేజిస్ట్రేట్ జారీచేసినవారంటుపై ఈసోదా జరిగినది.

అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు అమెరికా రుణ సహాయం

వాషింగ్‌టన్‌లో లాంఛనంగా సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 12

అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకుగాను భారతదేశానికి సహాయంగా లోగడ అమెరికా ప్రకటించిన 225 మిలియన్ డాలర్ల రుణంలోను అందులో ఒక భాగంగా 150 మిలియన్ డాలర్లను అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకుమంచి వినియోగించుకోవటానికి వాషింగ్‌టన్‌లో ఈరోజున ఉభయప్రభుత్వాలమధ్య లాంఛనంగా ఒక ఒప్పందం పై సంతకాలు జరిగినవి. ఈ అప్పుపై వడ్డీరేటు 5 1/4 శాతం. తెల్లించవలసిన గడువు 15 సంవత్సరాలు.

స్టాక్ మార్కెట్ వివరాలు

న్యూయార్కు పత్తి	జూన్ 12
ఆరంభ ధర	36-16
ముగింపు ధర	36-09

ఎగువ సభ ఎన్నికలు: అసెంబ్లీ నుంచి 31 సీట్లకు 71 మంది పోటీ

హైదరాబాద్, జూన్ 12

అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎగువసభకు ఎన్నుకోబడే 31 స్థానాలకు పడుగురు స్త్రీలతోసహా మొత్తం 71 మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేయటానికి నేడే ఆఖరుతేది.

నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వారిలో 218 గురు సభ్యులుగా అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుతున్న అభ్యర్థులు 21 మంది, 89 మంది సభ్యులుగల కమ్యూనిస్టు - పి. డి. ఎఫ్. పక్షం తరపున పోటీచేస్తున్నవారు నలుగురు, 17 మందిదాకా ఉన్న సోషలిస్టులతరపున పోటీచేస్తున్నవారు ఇద్దరు. మిగిలినవారందరూ (ముగ్గురు స్త్రీలతో సహా) స్వతంత్రులు.

నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వారి వివరాలు ఇవి:

కాంగ్రెస్ అభ్యర్థులు

శ్రీ జి. బ్రహ్మయ్య, శ్రీ ఎమ్. వి. యస్, సుబ్బారావు, శ్రీ ఉరేటి లింగయ్య, శ్రీ సి. హెచ్. పరశు రామనాయుడు, శ్రీ ఆర్. సీతారామయ్య, శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ ఎస్. వి. జగన్నాథం, శ్రీ జి. రమాకాంతరావు, శ్రీ బోయిరెడ్డి, శ్రీ కె. వి. ప్రతాపరెడ్డి, శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి, శ్రీ షేక్ గాలిబ్, శ్రీ జి. అవులస్వామి, శ్రీ కె. సి. నాగిరెడ్డి, శ్రీ ఎస్. ఎమ్. విలియమ్స్, శ్రీ రావు అచ్చయ్యరావు, శ్రీ అబ్దుల్ యూసఫ్, శ్రీమతి భారతీదేవి రంగా, శ్రీమతి వి. సీతా మహాలక్ష్మమ్మ, శ్రీమతి డి. లక్ష్మీనాయమ్మ, శ్రీమతి పైలా అన్నపూర్ణ.

కమ్యూనిస్టు - పి.డి.ఎఫ్. అభ్యర్థులు

శ్రీ మట్టూం మొహియుద్దీన్, శ్రీ అరుట్ల లక్ష్మీ నరసింహారెడ్డి, శ్రీ జి. భావనయ్య, శ్రీ బి. [illegible]

సోషలిస్టు అభ్యర్థులు

శ్రీ వై. ఎస్. రావు, శ్రీ జి. రాజారావు

స్వతంత్రులు

శ్రీయుతులు ప్రాంక్లిన్ రామ్ మహమ్మద్, పి. సుబ్బయ్య, కె. సి. వెంకటరావు, సుబ్రహ్మణ్యరాజు, ఎ. రామయ్య నాయుడు, బి. పాపిరెడ్డి, జి. బుచ్చబ్బారావు, బి. సుబ్బారావు, బి. శూర్యన్న, బొజ్జా తారకం, పి. శంకర్ జాక్, పి. వి. శ్రీనివాస్, బి. సీతారామిరెడ్డి, ఎమ్. ఎస్. ఎస్. ఎస్. నాయుడు, అల్లూరి కృష్ణారావు, శ్రీమతి కె. నీలాంబేశ్వరమ్మ.

నామినేషన్ పత్రాల పరిశీలన జూన్ 14 వ తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు తేది జూన్ 17. జూన్ 28 వ తేదీ పోలింగ్ జరుగుతుంది.

గుంటూరులో 12 వందలమంది కార్మికుల సమ్మె

హైదరాబాద్, జూన్ 12

ఒక కార్మికుడిని ఉద్యోగంనుంచి తొలగించినందుకు నిరసనగా గుంటూరులోని శ్రీ భగవాన్‌జూట్ మిల్లులోని కార్మికులు 12 వందలమంది నిన్నటి నుంచి అనిశ్చితంగా సమ్మె ప్రారంభించినట్టు నేడు ఇక్కడికి తెలిసినది. సమ్మెలో పాల్గొన్నవారు తొలగించిన కార్మికుడిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనవలసినదిగా కోరుతూ మొదట జూన్ 10 వ తేదీన కార్మికులు ముక్తసరిగా 16 సమస్యలతో సమ్మె సాగించినట్టు, కాని యజమానులు అందులో అంగీకరించక పోవటంవల్ల పూర్తిగా సమ్మె ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

"కొత్తభవననిర్మాణం ప్రసక్తి లేదు"

హైదరాబాద్, జూన్ 12

జూలై ఒకటవ తేదీన అవతరించనున్న ఎగువసభకు ప్రత్యేకభవనం నిర్మించే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నేడిక్కడ విలేఖరులతో అన్నారు.

కొత్త భవనాలు నిర్మించటానికి సుమారు ఒక్కరూపాయి ఖర్చు పెట్టబడుతుంది కూడా కాబట్టి అంగీకరించనని, అంతగా అవసరమైతే చెట్టుకింద సమావేశాలు ఏర్పాటుచేయగలమనీ అయన అన్నారు.

అనురూపాయలతో పునర్నిర్మించబడుతున్న జూబిలీహాలులో ఒక భాగంలో ఎగువ సభ ఏర్పాటు చేయబడుతుంది. అసెంబ్లీభవనానికి జూబిలీహాలుకు మధ్య దూరం కొన్ని గజాలు మాత్రమే

అవాంతర పరిస్థితులు ఏర్పడకుండా ముందు కట్టుబాట్లు

రేవు కార్మికుల సమ్మెయత్నాన్ని పురస్కరించుకొని

న్యూఢిల్లీ, జూన్ 12

జూలై 16 వ తేదీనుంచి దేశవ్యాప్తంగా జరుగనున్న రేవుకార్మికుల సమ్మెపలితంగా అవాంఛనీయమైన పరిస్థితులు సమస్త ఏర్పడకుండా వాటిని ఎదుర్కొనటానికిగాను దేశంలో ఏడు ఓడ రేవులలోని అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇవ్వబడినవి.

బొంబాయి, మద్రాస్, కలకత్తా, విశాఖపట్టణం, కొచ్చిన్ రేవులలోని 1,80,000 కార్మికులు ఇప్పటికే సమ్మెనోటీసు ఇచ్చారు. కాండ్లా రేవులోని డాక్ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొనవచ్చు.

జీత భత్యాలకు సంబంధించి కాంట్రాక్టు కమిషన్ చేసిన సిఫారసులు అమలు జరపబడినందుకు నిరసనగా ఈ సమ్మె జరుగుతున్నది. సమ్మెకు నిర్దిష్టతంకూడా.

కలకత్తాలో రెండు రోజులు గా

(మిగతా 4వ పేజీలో)

లేబర్ బోర్డు అధ్యక్షుడు నిచ్చిన తీర్పులకు పూనుకొనే ఏ కార్మికుడినైనా తొలగించవచ్చు. రేవు పని దెబ్బతినకుండా ఇతర కార్మికులను కూడా నియమించవచ్చు.

కలకత్తా, బొంబాయి, మద్రాస్, విశాఖపట్టణం, కొచ్చిన్ రేవులలోని 'డాక్ లేబర్ బోర్డు'లకు కేంద్ర ప్రభుత్వం అప్పుడే తగిన అధికారాలను ఇవ్వటంకూడా జరిగిపోయినది. ఇతర ఓడ రేవులలోని అధికారులు కూడా త్వరలోనే అటువంటి అధికారాలు పొందవచ్చు.

"అత్యవసర పరిస్థితుల్లో" ఇవ్వబడిన అధికారాలను పురస్కరించుకొని డాక్

నిరాశ ఎందుకు?

అది సహజమే, తెల్ల కీటకములు మీ రూపును కనిపించకుండా చేసి మీకు విరాజ్ జెండ నక్కర్లేదు అనిలాగే జనుల వలె, లోమ వాడుదనంగాను సాగుగాను పుంటుంది.

లోమ

వెంట్రుకలను సహజంగా నలుపుచేయు జగత్ప్రసిద్ధమైనది.

సోల్ ఏజెంట్లు:
ఎమ్. ఎమ్. ఖంబట్టా అండ్ కంపెనీ
ఏజెంట్లు, ఎ. నరోత్తమ్ అండ్ కం.
బొంబాయి 2. Tel: 30575

ఏజెంట్లు: పటేల్ & కో., కింగ్స్‌వే, సికింద్రాబాద్ ఎగుమతులకు సంబంధించిన అన్ని వివరాలకు: ఎమ్.ఎమ్. ఖంబాట్టా వారు, అహమ్మదాబాద్ 1 తో సంప్రదించండి.

విళంబినామ సంవత్సరం

శుక్రవారం, జూన్ 13, 1958
జ్యేష్ఠమాస శుక్లపక్ష
ఏకాదశి ఉ॥ 7-53
ద్వాదశి మ॥ 2-13
నక్షత్రం పూ॥ 9-36 మొ॥ 11-39

ఆంధ్రజనత

కెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్ మెంట్ 4930

శుక్రవారం, జూన్ 13, 1958

సైప్రస్

సైప్రస్‌లో తిరిగి పరిస్థితి గడ్డుగా పరిణమిస్తున్నది. మధ్యధరా ప్రాంతంలో గల ఈ ద్వీపంలో ఇటీవల అల్లర్లు తెలెత్తినవి. టర్కిష్ వారు కయ్యానికి కాలు దువ్వటం గ్రీకుల సైప్రస్ అంతటా సంఘర్షణలు చెలరేగి, ముఖ్య నగరాన్నిటిలోను కర్ఫ్యూ విధించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ సంఘర్షణలు తుదకు అంతర్యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉన్నదని కూడా భయపడుతున్నారు.

"విభజించి, పాలించటం" అనే విధానాన్ని బ్రిటిష్ వారు ఈ ద్వీపంలో చాలా సమర్థవంతంగా అమలు జరుపుతున్నారు. సైప్రస్‌లోని ప్రధాన తెగలు గ్రీకులు, టర్కిష్ వారు. మొత్తం 518,700 జనాభాలో గ్రీకుల సంఖ్య 412,500, టర్కిష్ ప్రజల సంఖ్య 82,000. సైప్రస్‌ను గ్రీస్‌లో విలీనం చేయాలని గ్రీకుల చిరకాల వాంఛ. ఇందుకుగాను గ్రీకులు పెద్ద ఉద్యమం సాగిస్తున్నారు. ఈ ప్రజా ఉద్యమానికి క్రిస్టియన్ మతాధికారి ముఖ్యాధికారి మకారియోస్ నాయకత్వం వహించటం మరొక విశేషం. సైప్రస్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఇచ్చినట్లయితే, అత్యధిక మెజారిటీతో వారు సైప్రస్ గ్రీస్‌లో చేరిపోవాలన్న ప్రతిపాదనను బలపరుస్తారనటంలో సందేహం లేదు. అయితే, బ్రిటిష్‌వారు మన దేశంలో హిందువులకు, మహమ్మదీయులకు మధ్య శత్రుత్వం పెంచినట్లే, సైప్రస్‌లో గ్రీకులకు, టర్కిష్ వారికి మధ్య విద్వేషాలు సృష్టించారు. సైప్రస్ గ్రీస్‌లో విలీనం చేయబడాలని గ్రీకులు కోరితే, సైప్రస్‌ను విభజించాలని టర్కిష్‌వారు నినాదం లేవదీసారు. సైప్రస్ భవితవ్యం గురించి కొత్త ప్రతిపాదనలు వచ్చినప్పుడు గాని, కొత్త ఉద్యమాలు ప్రారంభమైనప్పుడుగాని ఉభయ వర్గాల మధ్య కొట్లాటలు జరగటం, ఉద్రిక్త పరిస్థితి ఏర్పడటం సరిపాటై పోయినది. ఈ కొట్లాటల మూలంగా గ్రీకుల తరపున గ్రీసు, టర్కిష్‌వారి పక్షాన టర్కీ పోకడ కల్పించుకోవలసి వచ్చింది. వాటి స్నేహసంబంధాలు కూడా ఘర్షణకు లోనైనవి. ఇన్నివైపుల నష్టాలే తప్ప సృష్టించి బ్రిటన్ సైప్రస్‌లో తిష్టవేయ గలిగినది అయితే, అసలు విషయం పమిటంటే, యుద్ధ తంత్రం దృష్ట్యా సైప్రస్ బ్రిటన్ స్వాధీనంలో ఉండటం దీనిని వదులు కోవటం బ్రిటన్‌కు ఇష్టం లేదు. సూయజ్ యుద్ధానికి నౌకలు, విమానాలు సైప్రస్ నుంచే పంపబడినవి. అందుచేత ఏదో ఒక మిషపై బ్రిటన్ సైప్రస్ సమస్యను పరిష్కరించకుండా ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వచ్చినది. గ్రీకులకు, టర్కిష్ వారికి వారి వారి జనాభాల నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం ఉండేటట్లుగా సైప్రస్‌కు ఆంతరంగిక విషయాలలో స్వపరిపాల నాధికారం ఇవ్వటానికిగాను బ్రిటన్ ఒక కొత్త పథకాన్ని రూపొందించినట్లు ఇటీవల కొన్ని వార్తలు వచ్చినవి. కాని ఈ పథకంలో ఇటు గ్రీకులకు, అటు టర్కిష్ వారికి అనంగీకార యోగ్యమైన లక్షణాలు, అంశాలు చాలా ఉన్నవి. టర్కిష్ వారు గ్రీకులపై దౌర్జన్యాలకు ఒడిగట్టడం ఈ సందర్భంలో గమనార్హమైన విషయం. సైప్రస్ భవితవ్యాన్ని సైప్రస్ ప్రజలే స్వేచ్ఛగా నిర్ణయించుకొనటానికి అవకాశం ఇవ్వనంతకాలం ఈ సమస్య పరిష్కారం కాదు. సైప్రస్‌లో విద్వేష పూరితమైన వాతావరణం ఏర్పడటం, కల్లోలం ప్రజ్వరిల్లటం పశ్చిమ కూటమికి హానికరం.

సైప్రస్ సమస్యపై ఐక్యరాజ్యసమితికి గ్రీస్ ఫిర్యాదుచేసే సూచన

ఏథెన్స్, జూన్ 12

సైప్రస్‌లోని గ్రీకులపై టర్కిష్ వారు దౌర్జన్యాలను కొనసాగించి శాంతి భంగకరంగా ప్రవర్తించినపక్షంలో ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేయగలదని గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ అవెరాఫ్ నిన్న రాత్రి పార్లమెంట్‌లో ప్రకటించాడు. సైప్రస్ ద్వీప భవిష్యత్తు విషయమై బ్రిటన్ చేయనున్న మార్పు ప్రతిపాదనలు అసంతృప్తికరమైనవని తేలిన పక్షంలో గ్రీస్ ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి పరిశీలనకు అప్పగించ గలదని కూడా అన్నారు.

జనరల్ డిగాల్, డల్లెస్‌ల సమావేశం

పారిస్‌లో ఏర్పాట్లు

పారిస్, జూన్ 12

ఫ్రాన్స్ ప్రధాని జనరల్ డిగాల్, అమెరికా దేశాంగ మంత్రి శ్రీ డల్లెస్‌ల సమావేశానికి సన్నాహాలు జరపబడుతున్నవి. జూలై నెలలో శ్రీ డల్లెస్‌తో సమావేశం కానటానికి ముందు జనరల్ డిగాల్ బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ను, పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ శ్రీ అడెనోవర్‌ను కలుసుకొంటారని తెలుస్తున్నది.

ఫ్రాన్స్, పశ్చిమ రాజ్యాలమధ్య శిఖరాగ్ర సమావేశం జరగటానికి చేయబడుతున్న ఏర్పాట్లను ప్రభుత్వం పరిశీలించటం ప్రారంభించినది. ఫ్రెంచి ప్రభుత్వం ఈ విషయంలో తనంతట తానై ఏదో ఒక ముఖ్యమైన చర్య తీసుకొనగలదని వార్తలు వస్తున్నవి. ఫ్రాన్స్ ఆర్థిక స్థితిగతులు ఆందోళనకరంగా ఉన్నవి. ఈ ఆర్థిక సంవత్సరారంభంలో ఫ్రాన్స్ 5కోటి మిలియన్ డాలర్ల లోటులో ఉన్నది. ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న సమస్యలలో కల్లి ఆర్థిక సమస్యయే గడ్డుదిగా భావించబడుతున్నది. డల్లెస్ పారిస్ చేరటానికి ముందుగానే శ్రీ మాక్మిలన్, డిగాల్‌ల సమావేశమౌతారు. ఉభయులూ ఒకే విధానం అవలంబించాలన్న వాంఛ ఈ సమావేశం తరువాత పటిష్ఠంగా గలదు. జనరల్ డిగాల్‌తో శ్రీ మాక్మిలన్ జరిపే చర్చలు ముందుముందు జరుగబోయే ఐసెన్‌హోవర్-డిగాల్ సమావేశానికి ఒకరకంగా సాంది ప్రస్తావన కాగలదని తెలుపవచ్చు.

జూలై 15వ తేదీన పారిస్‌కు డల్లెస్‌రాక

ఫ్రెంచి విదేశాంగ శాఖ ప్రకటన

పారిస్, జూన్ 12

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ జూలై 15 వ తేదీన పారిస్ చేరనున్నట్టు ఫ్రెంచి విదేశాంగ శాఖ నిన్న రాత్రి ప్రకటించినది.

ప్రధాని జనరల్ డిగాల్‌తోనూ దేశాంగ మంత్రి శ్రీ మాడిరిస్ మర్వెల్‌లోనూ ఆయన చర్చలు జరపగలరని గూడా విదేశాంగ శాఖ ప్రకటించినది.

లెబనాన్‌కు సమితి పర్యవేక్షకులు

ఇండియా, నార్వే, ఈక్వెడార్ ప్రతినిధులను నియమించాలని హేమర్‌షెల్డ్ సూచన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), జూన్ 11

లెబనాన్‌కు పంపబడే సమితి పరిశీలక దళం ఇండియా, నార్వే, ఈక్వెడార్ దేశాల ప్రతినిధులతో ఏర్పడాలని సమితి కార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డ్ సూచించారనీ, ఇందుకు లెబనాన్, అరబ్ రిపబ్లిక్‌లు అంగీకరించారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇండియా, నార్వే, ఈక్వెడార్ దేశాలు ఆసియా, యూరప్, లాటిన్ అమెరికా వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి గనుక, లెబనాన్ పరిస్థితితో ఈ దేశాలకు ఎట్టి సంబంధము లేదు గనుక వీటిని శ్రీ హేమర్‌షెల్డ్ సూచించారని తెలుస్తున్నది.

ఈ పథకం తయారుచేయటానికి ముందు శ్రీ హేమర్‌షెల్డ్ అరబ్ రిపబ్లిక్, లెబనాన్, పశ్చిమ అగ్రరాజ్యాల ప్రతినిధులతో మంతనాలు జరిపారు.

రాజకీయ, సైనిక అనుభవాలుగల ముగ్గురికి సమితి పరిశీలకులుగా లెబనాన్ వెళ్ళమని ఆహ్వానాలు పంపబడినవి. పై ముగ్గురు ఇండియా, నార్వే, ఈక్వెడార్ ప్రతినిధులని పై విశ్వసనీయ వర్గాలవల్ల తెలుస్తున్నది.

పరిశీలక దళం పంపాలని భద్రతా మండలి తీర్మానించిన వెంటనే శ్రీ హేమర్‌షెల్డ్ అందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి పారిస్ కార్యాలయం డైరెక్టర్ శ్రీ డేవిడ్ ఫ్లికన్ స్టాఫ్‌ను దళం కార్యదర్శిగా న్యూయార్క్‌లోని తన కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎస్. కె. శాస్త్రిని సహాయ కార్యదర్శిగాను శ్రీ హేమర్‌షెల్డ్ నియమించారు.

శ్రీ ఫ్లికన్‌స్టాఫ్, శ్రీ శాస్త్రిగారలు వెంటనే విమానంలో లెబనాన్ వెళ్ళాలని ఉత్తరువులు జారీచేయబడినవి.

భద్రతా మండలిలో రష్యా ఆరోపణలు

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, జూన్ 11

ఐక్య అరబ్ రిపబ్లిక్‌పై లెబనాన్ చేసిన ఫిర్యాదును గురించి చర్చలు కొనసాగించటానికి భద్రతామండలి నిన్న రాత్రి ప్రత్యేక సమావేశం జరిపినది.

నిన్న మధ్యాహ్నం చర్చలలో పాల్గొన్న స్వీడిష్ ప్రతినిధి లెబనాన్‌కు ఒక ప్రత్యేక పరిశీలక సంఘాన్ని పంపాలని సూచించాడు. స్వీడిష్ ప్రతిపాదనపై తాను తన ప్రభుత్వ సలహా పొందటానికి వీలుగా సమావేశాన్ని 24 గంటల సేపు వాయిదా వేయాలని సిరియా ప్రతినిధి శ్రీ ఆర్కాడే సోబోలోవ్ సూచించారు. అయితే, లెబనాన్ సమస్య చాలా జటిలంగా పరిష్కరించవలసినది గనుక, లెబనాన్‌లో పరిస్థితి నానాటికి దిగజారుతున్నదని లెబనాన్ ప్రతినిధి శ్రీ మాలిక్ అంటున్నారు గనుక సమావేశం కొనసాగించటానికే నిశ్చయించబడినదని భావించబడుతున్నది. రాత్రి సమావేశంలో సోబోలోవ్ విధిమంగా ప్రసంగించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితికి లెబనాన్ మాత్రమే కారణమనీ, లెబనాన్ అధ్యక్షుడు చమూన్ పశ్చిమ రాజ్యాలకు సమర్థించే విధానం అవలంబించటం వల్ల ప్రజలు ఎదురు తిరుగుతున్నారనీ, లెబనాన్ చేసిన ఫిర్యాదును మండలి తోసివుచ్చాలనీ, మండలి ఈ విషయంలో జోక్యం కలిగించుకొనరాదనీ అయన అన్నారు. అమెరికా, బ్రిటన్లకు అదే అనుసారం లెబనాన్ వ్యవహరిస్తున్నదని శ్రీ సోబోలోవ్ ఆరోపించారు. సమూన్, ఐసెన్ హోవర్ సిద్ధాంతాన్ని అంగీకరించటం వల్ల, స్వతంత్ర విధానాన్ని అనుసరించక పోవడం వల్ల పశ్చిమ దేశాలు అల్లర్లు చెలరేగినవని గూడా అయన అన్నారు.

చమూన్‌ను వ్యతిరేకిస్తున్న ప్రజలు తమ స్వాతంత్ర్యాన్నీ, అమెరికా జోక్యాన్ని వారించటానికి పోరాడుతున్నారని గూడా శ్రీ సోబోలోవ్ అన్నారు. అమెరికా లెబనాన్‌లో కార్యాలయాలను సిద్ధంచేస్తున్నదనీ స్వైప్రస్‌లో బ్రిటన్ దళాల నిరసన లెబనాన్‌కు మరో అవాంతరం దాపురించినదనీ అయన అన్నారు. మధ్యప్రాచ్యంలోని పరిస్థితి చేరనున్నట్టు ఫ్రెంచి విదేశాంగ శాఖ నిన్న రాత్రి ప్రకటించినది.

ప్రధాని జనరల్ డిగాల్‌తోనూ దేశాంగ మంత్రి శ్రీ మాడిరిస్ మర్వెల్‌లోనూ ఆయన చర్చలు జరపగలరని గూడా విదేశాంగ శాఖ ప్రకటించినది.

తమ సూచనలను శ్రేయస్సు దృష్ట్యా ఆ ప్రాంతంలో తిరుగుబాటు వర్గాలను అమెరికా, బ్రిటన్లు సమర్థిస్తున్నవనీ అయన అన్నారు. లెబనాన్ వ్యవహారంలో జోక్యం చేసుకొనలేదన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వాదాన్ని శ్రీ సోబోలోవ్ సమర్థించారు. లెబనాన్‌లోని పరిస్థితులను తమంతట తాముగా అణచలేక అదేశ ప్రభుత్వం ఏదో ఒక రూపంలో సమస్యను ముందర దృష్టికి తీసుకొని వచ్చినదనీ, తద్వారా తమ విదేశ మిత్రులద్వారా సమస్య పరిష్కరించ బడటానికి లెబనాన్ ప్రయత్నిస్తున్నదనీ కూడా అయన ఆరోపించారు.

దిగుమతుల చెల్లించవలసిన డబ్బు

కొంత కాలం వాయిదా వెయ్యటానికి స్విట్జర్లాండ్ హామీ

బరన్, జూన్ 10

స్విస్ దిగుమతులకు గాను డబ్బు చెల్లింపులను వాయిదా వేసే విషయంలో స్విట్జర్లాండు భారతదేశానికి మంచి సౌకర్యాలు కల్పిస్తుందని ఈ రోజున ఇక్కడ సమ్మేళనంగా తెలిసింది. భారతదేశానికి ఉన్న విదేశీ మారక ద్రవ్య నిల్వలపై ఒత్తిడి తగ్గించి, ఈ ద్రవ్యాన్ని భారత దేశం ఇతర సరుకులు దిగుమతి చేసుకోగల గలగడానికి గాను స్విట్జర్లాండు భారతదేశానికి ఈ సౌకర్యాలు కల్పిస్తున్నది. స్విట్జర్లాండునుంచి దిగుమతి చేసుకొనే వస్తువులకు భారత దేశం ద్రవ్యం చెల్లించవలసి ఉన్నది ఈ ద్రవ్యాన్ని కొంతకాలమైనతరువాత స్విట్జర్లాండ్ వసూలుచేస్తుంది

స్విస్ దిగుమతులకు చెల్లించవలసిన కొన్ని మొత్తాలను వాయిదా వేసినట్లయితే ఆ ద్రవ్యాన్ని భారతదేశం అత్యవసరమైన దీర్ఘకాల పెట్టుబడుల కు వినియోగించడానికి వీలవుతుందని భారతదేశం పాత్రికేయ కొంతకాలంక్రిందట ఇక్కడ రాయబారాలు ప్రకటించినవి. స్విట్జర్లాండ్ నుంచి భారతదేశానికి ఋణం సేకరించడం ఈ రాయబారాల ఉద్దేశ్యం కాదని స్పష్టం చేయబడింది. ప్రస్తుత స్విస్-భారత చెల్లింపుల ఒప్పందంక్రింద చెల్లింపులను వాయిదా వేయించే ఉద్దేశ్యంతోమాత్రమే భారతదేశం ఈ రాయబారాలు జరుపుతున్నది.

ప్రస్తుత సమయమున భారత దేశానికి సాధ్యమైన సహాయమంతా చేయడం అవసరమని స్విస్ ఆర్థిక వర్గాలవారు (ప్రభుత్వ వర్గాలు, ప్రయివేటు వర్గాలుకూడా) భావిస్తున్నవి. భారతదేశం ప్రస్తుత కష్టాలను అధిగమించడానికి, సహాయానికి భారత ప్రభుత్వం ఇతరులపై దృష్టి సారించే అవకాశం లేకుండా చేయడానికి పశ్చిమ ప్రజాస్వామ్యాలు భారతదేశానికి సాధ్యమైనన్ని విధాలా సహాయం చేయడం అవసరమని స్విస్ ఆర్థిక వర్గాలవారు భావిస్తున్నారు.

స్విస్-భారత చెల్లింపుల ఒప్పందం క్రింద భారతదేశం స్విట్జర్లాండు చెల్లించవలసిన డబ్బు చెల్లింపులను ఆపివేసి, ఆ ద్రవ్యాన్ని దీర్ఘకాలం వాయిదా పెట్టుబళ్ళకు వినియోగించు కొనవచ్చునని స్విట్జర్లాండు. గ్యారంటీ యిస్తుందని తెలుస్తున్నది.

దొంగచాటుగా బంగారం రవాణా

ఇద్దరు పాకిస్తానీయుల అరెస్టు

కరాచీ, జూన్ 11

పాకిస్తాన్ నుండి ఇండియాకు దొంగతనంగా బంగారం రవాణా చేస్తున్నారన్న నేరంపై గంగానగర్ జిల్లాలోని సంహద్దు వద్ద గత వారం, ఇద్దరు పాకిస్తానీయులు అరెస్టు చేయబడినారు అరెస్టు చేయబడిన వ్యక్తులనుంచి 280 తులాల బంగారాన్ని పోలీసులు వశపరుచుకొన్నారు.

వరంగల్, జూన్ 10

సాయిలు అనే భర్తారం పారిజనుడ్ని ఎవరో రైలు పట్టాలకు కట్టివేసినందున అతని చేతులు తెగిపోయినవి అదే రైలులో అతనిని తెచ్చి మహాత్మా గాంధీ ఆసుపత్రిలో చేర్చారాయ (స్వ.వి.)

సహకారసంఘాలకు ప్రభుత్వప్రోత్సాహం

శ్రీ భగవంతరావుగారిహామీ

వరంగల్, జూన్ 10

స్వవృత్తులలో నైపుణ్యం సంపాదించుకొనినిపుణుల పద్ధతిలోముందంజవేసే వారికి తగువిధంగా ప్రోత్సహించటానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని రాష్ట్ర కుటీర పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు నిన్న ఇచ్చట జరిగిన బహిరంగ సభలో చెప్పారు. సభకు శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

మంత్రికి జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం తరపున శ్రీ బి. రంగనాయకులు సన్మాన పత్రం సమర్పించారు నగరంలోని వివిధ సంస్థల ప్రముఖులు శ్రీ యుతులు యం యాదగిరి, వెలగండి వైకుంఠం, శ్రీ లక్ష్మణ్ ప్రభృతులు శ్రీ భగవంతరావుకు పూలమాలలు సమర్పించారు జిల్లా వాయిగృత్తి సంఘాలు దేవస్థానాలలో కళాఖండనకు చెందిన అదాయంలో తమకు తగిన వాటా ఇప్పించాలని అర్థిస్తూ మహజర్ సమర్పించారు.

మంత్రి తమ ఉపన్యాసంలో ఆంధ్రప్రాంతంలో గుంటూరు గల ప్రాధాన్యత తెలంగాణా ప్రాంతంలో వరంగల్లు ఉన్నదన్నారు. వివిధ రంగాలలో చైతన్య వంతులైన ప్రజలు ముందు తాము కొత్తగా చెప్పగలిగినదేమి లేదని అంటూ, కాంగ్రెసులో స్వార్థపరులు, పదవీ వ్యామోహపరులూ చేరిన కారణాన బలహీనమవుతున్నదన్న ప్రచారాన్ని ఖండించారు కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ పార్టీ లేనంత కాలం ఆ సంస్థకు ఎట్టినష్టమూ వాటిల్లదన్నారు. సంస్థలోనికి యువకులు, ఉత్సాహవంతులు రావాలనీ అట్లాంటి వారికి అవకాశమివ్వ పెద్దలు పూనుకోవాలన్నారు. లేకపోతే సంస్థ పాటవాన్ని కోల్పోయే స్థితి వచ్చేస్తుందన్నారు.

ఆ తర్వాత శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య ప్రసంగిస్తూ రాజకీయ కారణాల చేతనూ, స్వార్థకారణాల చేతను కార్మిక సహకార సంఘాన్ని విచ్ఛిన్నం చేయటానికి చేయబడుతున్న దుష్ప్రచారాలను పెడ చెవుల ఖండించారు

వెనుక శ్రీ కొండా వెంకటరంగారెడ్డి హైదరాబాద్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మంత్రిగా నుండగా "గీసివాడికొరకు చెట్టు" అనే నినాదం లేవదీసి అమలు జరుపటానికి చేసిన ప్రయత్నం విఫలం కావటమే గాక, వరంగల్ తాలూకాలోని గీత పారిశ్రామికులు తలపై బకాయిలు చేసి ఇప్పుడు వాటి వసూళ్ళకు నానా బాధలు పెడుతున్నారని, అందుకు ఒక విచారణ కమిటీ వేసి సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని శ్రీ బుచ్చయ్య అర్థించారు.

పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో నిర్మాణాత్మక కృషి చేసే సంస్థకు విఘ్నం కలియడాన్ని, గోరంతలుకొండంతలుగా చేసి దుష్ప్రచారం చేసేవాళ్ళ చర్యలను ఖండించారు.

ముస్తాబర్లకు అక్కౌంటు బాకీ ఉద్యోగులకు డబ్బు రేపు లున్నాయనీ, అందుకు అలవాటుపడ్డ ఉద్యోగులు సహకార సంఘాలకు సహకరించక కష్టాలపాలైయటం జరుగుతుందన్నారు అట్లాంటి సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తేవడం సంఘం విధి విచారించి వెంటనే చర్యతీసుకోవడం ప్రభుత్వ కర్తవ్యం అని రెడ్డి అన్నారు.

తెలంగాణా ఉద్యమానికి, విశాలాంధ్ర ఉద్యమానికి గాక, అవిశ్రాంత ఉద్యమాలకు ఈ వరంగల్లు కేంద్రం కాందని తెలంగాణా-విశాలాంధ్ర విభేదాలను తగ్గించటానికైతే గాక పెంచించటానికి చేస్తున్న దుష్ప్రచారాలను ఖండించారు.

శ్రీ సంజీవరెడ్డి తెలంగాణా అభ్యుదయానికి అడ్డు వస్తున్నారనటం పొంపాటు వంగల్‌లో ఇంజనిరింగ్ కళాశాలను నెలకొల్పు నిర్ణయించటమే గాక, ఒక వైద్య కళాశాలను కూడా నెలకొల్పటానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉంది. విశాలాంధ్ర వ్యవస్థలలో లోపాలు చూపితే సవరించవచ్చు.

శ్రీ యుతులు చెరుకు కాంతయ్య, శ్రీ బి. యస్. మూర్తి, జి. లక్ష్మీనారాయణగార్లు కూడా ప్రసంగించారు.

శ్రీ బుచ్చయ్య ధన్యవాదములతో సభ సమాప్తమైంది. (స్వ వి.)

పిల్లల అపహరణకు మరణ దండన

అర్డినెన్సుముసాయిదాకు పాక్ మంత్రివర్గ ఆమోదం

కరాచీ, జూన్ 12

పదేళ్ళకు లోపుగల పిల్లను అపహరించేవారికి మరణదండన లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధించే అర్డినెన్సుకు ముసాయిదా నుంచిన్న పాకిస్తాన్ మంత్రివర్గం ఆమోదించింది. ఈ అర్డినెన్సుక్రింద విధించబడే శిక్ష 7 సంవత్సరాలకన్నా తగ్గదు. ఈ శిక్షతోపాటు చబుకులతో కొట్టే శిక్ష గూడా విధించ బడుతుంది. పిల్లల అపహరణకు తోడ్పడేవారికి గూడా ఇట్టి శిక్ష లేదా ఇంచ బడినది.

మానవదృక్పథం మారితేనే శాసనవిజ్ఞానానికి సార్థకత

విజయవాడలో డాక్టర్ రాధాకృష్ణ ఉద్ఘాటన

విజయవాడ, జూన్ 11

మానవ స్వభావంలోను దృక్పథంలోను మార్పు రాకపోతే, శాస్త్ర విజ్ఞానం ద్వారా ఎన్ని మహాత్కార్యాలు సాధించినా ప్రయోజనం లేదని భారత రిపబ్లిక్ ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఈ రోజున ఇక్కడ అన్నారు.

ఉపరాష్ట్రపతి అరుణోదయ సంగీత నాట్యమందిరం 18వ వార్షికోత్సవాలలో అధ్యక్షత వహిస్తూ సాంస్కృతికంగా మన దేశం చాలా అభివృద్ధి పొందినదనీ, ఇతర దేశాలలో గూడా మన సంస్కృతి ప్రసరించిందనీ, మనతోపాటలో అటంబాలేమైనా ఉన్నట్టయితే ఈ సాంస్కృతిక పురోగమనం వాటిని పటాపంచలు చేస్తుందనీ అన్నారు. ఐనప్పటికీ మానవస్వభావం పరివర్తనం కావాలని మనం అంతరంగాలలోనుండే ఇట్టిమార్పు చేసుకోవాలనీ అయన అన్నారు.

శాస్త్రీయ రాగద్వేషాలకూ, స్వార్థపరత్వానికీ మనంధానులు కావడం మన పూర్వీకులభావాలకు విరుద్ధమనీ, జ్ఞాన నిష్ఠ మనకు అబ్బాలదని డాక్టర్ రాధాకృష్ణ చెప్పుతూ మంచి విద్యాక్రమ శిక్షణ, స్వార్థ రహిత సేవ అనేవి మాత్రమే పరిస్థితులను చక్కదిద్దగలవని అన్నారు.

ఈ దౌర్బల్యమే ప్రపంచాన్నంతటిని బాధిస్తున్నది. శాస్త్రవిజ్ఞానంలోనూ సాంఘిక శాస్త్రాలలోనూ అమెరికా, రష్యాలు చాలా ముందుకు పోయినప్పటికీ భయం వారిని ఆవేశించి ఉన్నదనుకునాడు ఏమి జరుగుతుందో వారికి తెలియదు

మానవుడు ఉదాత్తభావ పూరితుడై తేనగాని ఈ విజ్ఞానాభివృద్ధివల్ల ఎంచిత్తయినా ప్రయోజనంలేదు

భౌతికవిషయాల్లో ఎంత సామర్థ్యం ఉన్నా ప్రజలకు అత్మ నిగ్రహం, క్రమశిక్షణ లోపించి లేకుండా పోయినవి. మానవ స్వభావం పెంకి స్వభావం అయింది. పరస్పర విద్వేషాలు పెరిగినవి. ఈ దుస్థితి నుండి మనం బయటపడాలంటే మానవుడు తన మనస్సును, స్వభావాన్ని పూర్తిగా మార్చుకోవాలి." అని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు.

పది సంవత్సరాలు ప్రధానిగా ఉన్న కమ్యూనిస్టు శ్రీ నెహ్రూ అధికారాన్ని యెదుకు ఎందిపెట్టగోరారో బాగా ఆలోచించాల్సిందని డాక్టర్ రాధాకృష్ణ ప్రజలను కోరారు. పంచశీల సిద్ధాంతాలను మనం అమలు చేయకపోవడం వల్లనే ఇలా అయింది అంతర్జాతీయ మహాత్ముడు ఏనిక్షాంతాలతోనం జీవించారో, ఏ సిద్ధాంతాలతోనం మరణించారో ఆ సిద్ధాంతాలను మనం దూరదూరంగా జరిగి పోతున్నాము, ఇప్పటికైనా మనం మన హృదయాలను శోధించుకోవాలి. సంఘానికి స్వార్థ రహితంగా ఏమైనా సేవ చేశామా అని ప్రశ్నించుకోవాలి, ఈ ప్రశ్నకు వచ్చే సమాధానం పైననే మన అభివృద్ధి ఆధారపడి ఉంటుంది భారతీయుల పంచశీల సిద్ధాంతాలను అమలు చేయకపోతే ప్రపంచానికి వాటిని బోధించడంలో అర్థమే మున్నదిగా అని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఉదాత్తమైన ఆలోచనలు ధ్యానం

పూర్వ కాలంలో భారత లలిత కళలను గూర్చి ఉపరాష్ట్రపతి ప్రస్తావించి ధ్యానం వల్లనే ఉత్తమోత్తమమైన కళా ఖండాలు వెలువడినవన్నారు. భారత నాటక రంగం ప్రత్యేకమైనదిగా ఉండింది. ఇంగ్లండు రాణి మొదటి ఎలిజబెత్ కాలం నాటి ఆంగ్ల నాటకరంగం గూడా భారత నాటక రంగం అందుకున్న స్థాయిని అందుకోలేదు. అదేవిధంగా కళాఖండాల పరిణామం వల్ల భారత నాటక రంగం ఉన్నత స్థాయిని అందుకొన్నది. మొదటి పోదారో మొదలైన ప్రాచీన అవశేషాలలో ఉత్తమ కళాసౌష్ఠవం కనిపిస్తున్నది మనపూర్వీకుల ఉదాత్త భావాలకు ధ్యాననిష్ఠకు ఇవి నిదర్శనాలు కాగా నేటి స్థాయిని మనం అందుకోలేకపోతున్నాము. కారణమేమిటి? శాస్త్రాభివృద్ధి రాగద్వేషాలూ, స్వార్థపరత్వము మనలను భావిస్తూ ఉండడమే ఉదాత్తమైన భావాలు మనకు లేకుండా పోయినవని మనశ్శాస్త్రవేత్తలు గుర్తించారు మనలో ఆత్మజ్ఞానం లేదనీ, సృజనా శక్తి గల ఈ ఆత్మే మన సృష్టికి కారణమనీ మనం గ్రహించాలి. కాని ఇప్పుడు మనలోపం మంచు ఉన్నత పదవిలో ఉన్నవాడు స్వార్థపరత్వానికి లోనవుతున్నాడు సాధనం చేయకానికి తన పదవి సాధనమని అతడు గ్రహించడం లేదు. ప్రజాహిత జీవన ప్రమాణాలు ఉన్నతంగా లేవు. కుట్రలు పెరిగి ఉన్నవి ఇట్టి పైపరిగిన ఇక ముందు గూడా అవలంబిస్తే మనకు ఆపదపతనం తప్పదు. అని ఉపరాష్ట్రపతి అన్నారు. నాట్యమండలి వాటిక కళాభివృద్ధికి చేస్తున్న కృషిని డాక్టర్ రాధాకృష్ణ ప్రశంసించారు సంగీతము, నాటకము, కవిత్వము ద్వారా ఆధ్యాత్మిక విలువలను రక్షించేది, చిత్త సంస్కారం కలిగించేది. మానవ స్వభావాన్ని ఉదాత్తం చేసేది కళ అని డాక్టర్ రాధాకృష్ణగారు అన్నారు.

డాక్టర్ రాధాకృష్ణకు విజయవాడ స్వాగత పౌరసత్వం

పట్టణ పౌర సభలో సత్కారం

విజయవాడ, జూన్ 11

ఈరోజున ఇక్కడ భారత రిపబ్లిక్ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారికి జరిగిన పౌర సన్మానంలో విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ తెడ్డకిశాన్ మూర్తిగారు డాక్టర్ రాధాకృష్ణగారికి నగర స్వాగత పౌర సత్కారం ఇచ్చి సత్కరించారు.

విమాన ఛార్జీల హెచ్చింపు

ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ చర్య

న్యూఢిల్లీ, జూన్ 10

తమ విమానాలలో ఛార్జీలను హెచ్చించినట్టు ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారు ఈ రోజున ప్రకటించారు.

విమాన రవాణా కౌన్సిలు సలహాను అనుసరించి హెచ్చించబడిన ఈ ఛార్జీలు జూన్ 15 నుంచి అమలులోనికి వస్తవి.

కొన్ని రూట్లలో ఛార్జీలు 100 కి 10 వంతులు హెచ్చించబడినవి. ఉదాహరణకు బొంబాయి నుంచి కలకత్తాకు కొత్తఛార్జి 24 2 రూపాయలుగా ఉంటుంది. ప్రస్తుత ఛార్జి 220 రూపాయలు మాత్రమే, జూన్ మాసపు అధికారి "ఎయిర్‌లైన్స్ గైడ్"లో ఈ కొత్త ఛార్జీలు ప్రచురించబడినవి.

ఛార్జీల హెచ్చింపు వల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు సాలుకు అదనంగా 80 లక్షల రూపాయల ఆదాయం లభిస్తుంది కాని ఈ ఆదాయానికి సమంగా ఖర్చు గూడా పెచ్చుకున్నది. పెట్రోలు పన్ను పెచ్చించడం వల్ల, ఇతర పన్నులవల్ల కార్పొరేషన్ ఖర్చు దాదాపు రూ 80 లక్షలు పెరుగుతుంది.

కార్పొరేషను తమ ఛార్జీల వ్యవస్థ మార్చడం ఇది రెండవసారి. ఇప్పుడు ఛార్జీలను హెచ్చిస్తున్నప్

— తర్వాత చిత్రం —

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ విజయవాడ

వారిని పిక్చర్స్ సమర్పించు

బడిపంతులు

(తెలుగు)

— చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విజయవాడ

ద్వారా విడుదల : —

(Bahar)

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

Diamond 1908 1958 Jubilee

ఆయుర్వేదాశ్రమం (ట్రస్టు) లిమిటెడ్, మదరాసు-17.

ఇంతవరకు ఇటువంటి అద్భుతమైన చిత్రం నిర్మించబడలేదని ప్రేక్షకులంటున్నారు

మధురమైన సంగీతం, మనోరంజకమైన నృత్యాలను కలిగిన మహోన్నతమైన జానపద చిత్రం

నేడే కుటుంబ సమేతంగా చూచి ఆనందించండి ....

తారాగణం :

నాగేశ్వరరావు, జమున, రఘురామయ్య, కుటుంబరావు, హేలతి, సూర్యకాంతం

దర్శకత్వం : సి. ఎస్. రావు

కేపుల్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

రామా కరీంనగర్

ఆటల సమయాలు : 2-45, 6-00, 9-30

(Trupti) — చమియా రిలీజ్ —

గీసుకొండ గ్రామంలో సభ

వరంగల్, జూన్ 9

మొన్న సాయంత్రం గీసుకొండ గ్రామంలో జరిగిన వరంగల్ జిల్లా గీత పారిశ్రామిక సంఘ సభలో ప్రసంగిస్తూ దుష్ప్రచారాలను నమ్మి సారాయి వ్యాపారమూ, సహకార శాఖను మోసపోకుండా ప్రజలు చేయవలదని రాష్ట్రదేవాదాయశాఖ పరిశ్రమల మంత్రి శ్రీ జనగాని భగవంతరావు పారిశ్రామికులకు సలహా ఇచ్చారు.

ఈ సభకు శ్రీ అరెళ్ల బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

సభకు జాబూజా గ్రామాలనుండి గీత పారిశ్రామికులు దాదాపు రెండు వేలమంది వచ్చారు. మంత్రి వెంట సి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మూకల రామచంద్రారెడ్డి, వి. రంగనాయకులు, తదితరులు వచ్చారు. వీరందరికి ఉరేగింపుతో సభా స్థలికి తీసుకువెళ్లారు. పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీ పిట్టయ్య మంత్రికీ, కార్యదర్శికీ సన్మానపత్రాలు సమర్పించారు. ఆ ప్రాంత పారిశ్రామికులు మంత్రికి ఒక మహజరు సమర్పించారు.

మంత్రి తన ప్రసంగంలో గీత పారిశ్రామికుల సర్వాంగీణ అభివృద్ధిని అందుకు ఏర్పరిచిన సహకార సంఘాలను పటిష్ఠపరచి ఇలా అన్నారు: "మద్యపాన నిషేధాన్ని సమర్థించటానికి, తాడిచెట్టు ఎక్కేందుకు ఉద్యమార్థులైనవారు ఉద్యోగాలేని వారు దేనికి ప్రయోజనాలను నమ్మి సహకార శాఖను మోసపోవలదు. కాలూ కాలిలో గీత పారిశ్రామిక సహకార సంఘాలకు ఆర్థికసంబంధాలున్నప్పుడు ఆ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి. సహకార సంఘాల ద్వారా పారిశ్రామికులు కృషి చేయాలి.

అనంతరం శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, ఇలా అన్నారు: "మద్యపాన నిషేధం కార్మికులకు, ఉద్యోగులకూ, ఉండవు. పారిశ్రామిక సంఘం వారు కార్మికులు. కనుక వీరికి నష్టం పారిశ్రామిక అవసరాలను; ఆర్థికపరిస్థితి ఉద్యోగులు కలిగిస్తుంటారు. రాజకీయ విప్లవాలు కొందరు ఈ ఉద్యోగుల ప్రోత్సాహంతో చేస్తుంటారు, అవసరమైనట్లుగా ప్రభుత్వ దృష్టికి తేవాలి.

మొన్న గీసుకొండ గ్రామంలో వరంగల్ జిల్లా గీత పారిశ్రామిక సంఘ ప్రతినిధులు సభ శ్రీ జనగాని భగవంతరావు అధ్యక్షతన జరిగినప్పుడు ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తీర్మానాలలో వరంగల్ జిల్లా గీత పారిశ్రామిక సహకార సంఘాల సర్వేక్షణాలని: "భారీ తరహా పెట్టు తమ భూమిలోనున్నందున ఇవ్వబడిన చిన్న పెట్టు భూములందు వ్యవసాయం చేయడానికి అధికారాలను ఇచ్చినందుకు నిరసిస్తూను, తన భూమిలోనున్న పెట్టును కాట్టివేసి అధికారాలను అతడు గ్రహించి రక్షణ ఏర్పరచాలని, పెట్టు యజమానులు ప్రమాదానికి గురైనప్పుడు గీత పారిశ్రామిక కుటుంబానికి ఆర్థిక సహకారం చేయాలని అర్థిస్తున్నట్టి యాబు తీసుకోనబడినవి.

తరువాత ఈ క్రింది వారు జిల్లా కార్యవర్గముగా ఏర్పడినారు. శ్రీ విశ్వనాథం (అధ్యక్షులు), శ్రీ పిట్టయ్య (ఉపాధ్యక్షులు), పోలు నర్సిగాడు (ఉపాధ్యక్షులు); యం. రాజయ్య (ప్రధాన కార్యదర్శి); శ్రీ కొమ్ము నారాయణ (కోశాధ్యక్షులు) మరి 11 మంది కార్యవర్గ సభ్యులు (స్వ.వి.)

నాయీ బ్రాహ్మణ సభ ఎన్నికలు

కరీంనగర్, జూన్ 10

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సభ (కరీంనగర్) సర్వసభ్య సమావేశం కేంద్రకార్యాలయ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరాములుగారి అధ్యక్షతన మే 27న జరిగినవి.

జిల్లా సభ ఎన్నికలలో ఈ క్రింది వారు కార్యవర్గులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ జి. వెంకటయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నరసింహం, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ముత్యయ్య, కోశాధికారి శ్రీ ఎస్. రాజయ్య.

15 మందితో కూడిన కార్యవర్గమును ఎన్నుకొనడమైనది.

సిద్ధిపేట బియ్యం, సూనె మిల్లు దగ్ధం

సిద్ధిపేట, జూన్ 10

సిద్ధిపేటలోని శ్రీ వెంకటేశ్వర బియ్యం, నూనెమిల్లు మేనెల 31వ తేదీ రాత్రి ప్రమాదవశాత్తు తగలబడిపోయిందని, మిల్లును మూసివేయవలసి వచ్చిందని మిల్లు యజమానులు తెలుపుతున్నారు. ఈ ప్రమాదంలో ఒక లక్ష రూపాయల ఆస్తి నష్టమైనదని వారు అభిప్రాయపడ్డారు.

జెనీవాలో నిపుణుల సమావేశానికి కృశ్చేవ్ సమ్మతి

అణ్వస్త్ర రీక్షలకు సంబంధించిన చర్చలకు

మాస్కో, జూన్ 11

అణుశక్తి నిపుణుల సమావేశం జెనీవాలో జరగాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదనను రష్యాప్రధాని శ్రీ కృశ్చేవ్ అంగీకరిస్తారని తెలుస్తున్నది.

నిన్న తనను కలుసుకొన్న బ్రిటిష్ శాంతిసభ ప్రతినిధివర్గంతో సంభాషిస్తూ ఆయన పై అభిప్రాయం వెల్లడించారు. నిపుణుల సమావేశం మాస్కోలో జరగాలని రష్యా కాంక్షిస్తున్నదనీ, అయితే ఈ సమస్య అన్ని దేశాలకు సంబంధించినదిగనుక జెనీవాలో జరగాలన్న ప్రతిపాదనను త్రోసి వేయమని శ్రీ కృశ్చేవ్ అన్నట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించినది.

ప్రతినిధి వర్గం నేడు మాస్కోలో పత్రికల గోష్ఠి జరిపి శ్రీ కృశ్చేవ్ పై విధంగా అభిప్రాయం వెల్లడించినట్టు ప్రకటించినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం టెక్నాలజీ కోర్సులు

హైదరాబాద్, జూన్ 11

1958-59 విద్యా సంవత్సరం నుండి యూనివర్శిటీ సైన్సు కళాశాలలో టెక్నాలజీలో బ్యాచిలర్ సూపర్ గ్రేడ్ సమీకృత కోర్సు ప్రారంభించనట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రకటించింది. బి-టెక్నాలజీ కోర్సులకు ప్రవేశార్హతకు కనీస యోగ్యత టెక్నాలజీ పి ప్రొఫెషనల్ కోర్సు లేక విశ్వవిద్యాలయం ఆమోదించిన తత్సమాన మన కోర్సు ఫిజిక్స్, కెమిస్ట్రీ విషయాలతో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు కూడా బి-టెక్నాలజీ కోర్సులో చేరవచ్చునని పి ప్రొఫెషనల్ కోర్సుపాసైన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. బి.యస్.సి. యోగ్యత గలవారు ఇంటర్మీడియట్, లేదా పి పరీక్షలలో రెండో సంవత్సరం పాసైతే, ఆ మార్కులను బట్టి తీసుకోబడగలరు.

యం. టెక్నాలజీ కోర్సు ప్రవేశపెట్టిన కెమికల్ ఇంజనీరింగ్ లేక టెక్నాలజీ విభాగాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయపు బ్యాచిలర్ డిగ్రీ లేక తత్సమానము విశ్వవిద్యాలయం ఆమోదించిన పరీక్ష బి-టెక్నాలజీ కోర్సులో మొత్తం సీట్లు 30

యం. టెక్నాలజీలో మొత్తం సీట్ల వివరం

1. సూనెలు, కొవ్వు పదార్థాల టెక్నాలజీ 4.
2. పింగాణి టెక్నాలజీ 4
3. కెమికల్ ఇంజనీరింగ్ 4

నిర్ణీత ఫారములలో ఉస్మానియా యూనివర్శిటీ పై పుస్తకాలాం ప్రిన్సిపాల్ కుదరభాస్తు పేపులో సలహా ఉరకు జూన్ 26

ఫారం 18 25 న. పై. ఉస్మానియా యూనివర్శిటీ ప్రవేశ డైరెక్టరు వద్ద ఉండి దరఖాస్తు ఫారములు పొందగలరు.

యం. యస్‌సి. (వ్యవసాయం) కోర్సు

1958-59 విద్యా సంవత్సరం నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయపు వ్యవసాయ కాలేజీలో యం.యస్‌సి. కోర్సు ప్రవేశపెట్టబడుతుంది. యం.యస్‌సి. లో చేరటానికి కనిష్ఠ తత్సమానమైన బి.యస్‌సి. వ్యవసాయ శాస్త్రం పరీక్షలోగాని, తత్సమానమైన పరీక్షలో గాని ఉత్తీర్ణత. ఆయా ఉప మూలాంశాలకు ఇంకా తగ్గట్టుగా అర్హత మార్కులు పొందిన వుండాలి. సీట్ల కేటాయింపు వివరం: 1. అగ్రనమీ (2), 2. అగ్రికల్చరల్ బాటనీ (4), 3. అగ్రికల్చరల్ కెమిస్ట్రీ (4), 4. అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ (4), 5. ప్లాంట్ పాథాలజీ (2), 6. అగ్రికల్చరల్ ఎకనామిక్స్ (2), 7. పశుపోషణ (2)

ప్రవేశమునకు నిర్ణీత దరఖాస్తు ఫారములు సంపూర్ణపరచిన తుది గడువు జూన్ 26. దరఖాస్తులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాలం ప్రిన్సిపాలుకు సంపూర్ణపరచి 25 న. పై. లేక, ఒక అణా పోస్టు ఉత్తరాలు సంపాదించి యూనివర్శిటీ ప్రవేశ డైరెక్టరు వద్ద నుండి దరఖాస్తు ఫారములు పొందవచ్చు.

— —

బోయకొండ, జూన్ 9

జూన్ 9వ తేదీ బాడు బోయకొండ ప్రజల కోరికపై నిజామాబాద్ ఆర్య సమాజ కార్యకర్తలు శ్రీ ఎస్. గంగారాం ఆర్య, శ్రీ మనసారాం గుప్త, శ్రీ పండిత సత్యవతీదేవి, శ్రీ అన్నపరెడ్డి ఆర్యసమాజాన్ని స్థాపించారు. ప్రెసిడెంటుగా, ఆర్య ప్రతినిధి సభ సభ్యుడు శ్రీ పండిత కాశీదత్ గారు కూడా ఈ కార్యక్రమములో పాల్గొనిరి.

చిన్నతరహా నీటి వనరులు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చిన్న తరహా నీటి వనరులద్వారా సాగులోకి తేవాలనుకున్న మొత్తం భూమిలో నూటికి సుమారు 40 వంతుల వరకు 1956-57, 1957-58లో సాగులోని తెచ్చారు.

పై రెండు సంవత్సరాలలోను ఏడాదికి 18 లక్షల ఎకరాల చొప్పున మొత్తం 36 లక్షల ఎకరాలు సాగులోనికి తేవడం జరిగింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మైనరు ఇరిగేషను ద్వారా మొత్తం 90 లక్షల ఎకరాలు సాగులోకి తేవాలని సంకల్పించారు. ఇందులో సగం అనగా 45 లక్షల ఎకరాల భూమి సమాజ వికాస, జాతీయ విస్తరణ కార్యక్రమ మండలాలలోనివై ఉంటుంది.

బావులు, గొట్టపు బావులు, చెరువులు, స్టోరేజి ఆనకట్టలు, చిన్న చిన్న మళ్ళింపు కాల్వలు మొదలైనవి చిన్న నీటి వనరుల క్రిందికి వస్తాయి. కొద్ది పాటి పెట్టుబడితో వెన్వెంటనే ప్రయోజనాలనిచ్చే స్వల్పకాలిక పథకాలనే ఈ కార్యక్రమం క్రింద ప్రాముఖ్యం ఇవ్వబడుతోంది.

తొలి ప్రణాళికా కాలంలో చిన్న నీటి వనరుల ద్వారా 97 లక్షల ఎకరాలు సాగులోకి తేబడ్డాయి. రాష్ట్రాల వారీగా సాగులోకి తెచ్చిన భూమి వివరాలు యివి (వేల ఎకరాలలో):

ఆంధ్ర 174; ఉత్తర ప్రదేశ్ 867; మద్రాసు 1774; బొంబాయి 844; మధ్య ప్రదేశ్ 95; మైసూరు 508; ఒరిస్సా 186; పంజాబు 821; యు.పి. 149; పశ్చిమ బెంగాలు 1214; హైదరాబాదు 147; జమ్ము కాశ్మీరు 64; మైసూరు 281; పెప్సూ 189; రాజస్థాన్ 109; సౌరాష్ట్ర 188, తిరువాంకూరు-కొచ్చిన 147; ఇతర 'సి' తరగతి రాష్ట్రాలు 99.

మైనరు ఇరిగేషను నిమిత్తం 1956-57 లో కేంద్రం రాష్ట్రాలకు ముదాల రూపంలో 8.89 కోట్లు సర్దితే రూపంలో 10.69 కోట్లు యిచ్చింది. మొత్తం 9.08 కోట్లు వెచ్చించినట్లయింది. జాతీయ సమాజ వికాస, జాతీయ విస్తరణ కార్యక్రమ మండలాలలో చిన్న నీటి వనరుల నిమిత్తం 4.04 కోట్లు వెచ్చించడం జరిగింది. గొట్టపు బావుల నిర్మాణం క్రింద 3 కోట్లు ఖర్చు అయింది.

1957-58 లో చిన్న నీటి వనరుల నిమిత్తం 18 కోట్లు, గొట్టపు బావుల నిమిత్తం 3.26 కోట్లు ఖర్చుఅయి ఉండవచ్చు. సమాజ వికాస, జాతీయ విస్తరణ కార్యక్రమ మండలాలలో [illegible] నిమిత్తం మరో 4 కోట్ల ఖర్చు అయి ఉండవచ్చు.

[illegible] వల్ల [illegible] యు.పి., [illegible] రాష్ట్రాలు 1957-58 లో 1.25 కోట్లు కేటాయించారు.

ప్రణాళికా కాలంలో ఉస్మానియా ప్రభుత్వం మైనరు ఇరిగేషను నిమిత్తం [illegible] రూపంగా 36 కోట్లు, గొట్టపు బావుల నిమిత్తం 19 కోట్లు వెచ్చించింది. ఇరిగేషను సమాజ వికాస, జాతీయ విస్తరణ కార్యక్రమ మండలాలలో చిన్న నీటి వనరుల నిమిత్తం 7.34 కోట్లు వెచ్చించడం జరిగింది.

ప్రస్తుతం నిబంధనల ప్రకారం, ద్వితీయ ప్రణాళికలో ఉస్మానియా చిన్న నీటి వనరుల క్రింద పెట్టే పారంభ పెట్టుబడి 10 లక్షలకు మించరాదు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉప్పుగూడ ఫోన్: 42255

12-6-1958 గురువారం

సన్నబియ్యరకాలు	68-0-0	68-8-0
దొడ్డు బి.	48-0-0	58-8-0
బి. అక్కులు	58-8-0	59-0-0
19 పసెంబరు	52-0-0	57-0-0
గొట్టి బియ్యము	46-0-0	47-0-0
24 పెంబరు బి.	64-0-0	65-0-0
కుసుమ బి.	58-0-0	58-8-0
కిల్లీలోగాలు బి.	81-0-0	82-0-0
పి 12 బియ్యం	58-0-0	59-0-0
జొన్నలు-తెల్లవి	87-0-0	89-0-0
,, చట్టి	86-0-0	86-8-0
పసుపు	47-0-0	49-0-0
కందులు	52-0-0	54-1-0
ఎర్రకందులు చి.	48-0-0	50-0-0
పెసలు	69-0-0	71-0-0
మినుములు	64-0-0	66-0-0
శనగలు	46-8-0	46-0-0
ఉలవలు	—	39-4-0
నెల్లము	37-0-0	44-0-0
యెల్లిగడ్డ	7-0-0	10-0-0
పాత చింతపండు	20-0-0	25-0-0
యిప్ప పలుకు	61-0-0	—
మిర్చి	140-0-0	160-0-0
చింతపండు	42-0-0	52-0-0
ఉల్లిగడ్డ	18-0-0	15-12-0
గోధుమలు	62-0-0	64-0-0
కుసుమలు	44-0-0	47-0-0
నువ్వులు	100-0-0	115-0-0
ఇలాతిపలుకు చి.	56-0-0	61-0-0
ఇలాతిపలుకు పె.	86-0-0	88-0-0
ఆముదాలు	61-4-0	—
పత్తిగింజలు	81-0-0	82-0-0
మూట 12 పేర్లు	15-14-0	-
కందిపప్పు పె.	67-0-0	70-0-0
కందిపప్పు చి.	60-0-0	64-0-0
మినప పప్పు	78-0-0	78-0-0
పెసర పప్పు	80-0-0	90-0-0
శనగ పప్పు	50-0-0	55-0-0
నిరశనగపప్పు	62-0-0	78-0-0
లంక పప్పు	50-0-0	51-0-0
ధనియాలు	48-12-0	56-4-0
యిలాతిజాయ	58-0-0	60-0-0

VISHAKHA

శనివారం, జూన్ 14, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కి.హెర్ట్జ్)

ఉ॥ 6-50 సుప్రభాత్, భక్తిగీతం 7-00 తెలుగున వార్తలు 7-15 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 సుగమ సంగీతము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 12-50 మరాఠీలో వార్తలు 1-00 వనితావాణి 1-30 చిత్రసీమ 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమసంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-30 సుగమసంగీతము 2-40 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 4-00 బాలానందం: రారండోయ్, తుమ్మల రాకుమారి (నాటిక) ఎలకమ్మపెళ్ళి, పాటకచ్చేరి; అనగనగా (కథ); చిటపటలు; మీ సరదాకలు 4-30 ప్రసార సమాప్తి. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ. విశేషాలేమిటి గానమ్మ తల్లి ప్రబోధ గేయము; గ్రామ సౌభాగ్యము, పంచాయతీ పద్ధతి (ప్రసంగము) గోపరాజు రాంచంద్రరావు, ఫిల్మ్‌గీతాలు; కావ్య గానము ప్రకటనలు, ధరలు. వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ: అభ్యర్థశక్తి. గోష్ఠిగానము 7-30 అధునిక శిల్పములో విదేశీయ సంప్రదాయ మున్నదా? (తర్క) 7-45 పురాణ సంగీతము 7-45 కథాలోకి వారి (పుస్తక పరిచయ ఉర్దూ) 8-00 కాపురముండువారలు అంతస్థు (వినోదగము) 8-15 సంస్కృతి కార్యక్రమము 8-30 రేడియో వార్తా వాహిని 8-40 శాస్త్ర బృందము 8-45 కథాసరి 9-00 ఆంగ్లము వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 కథా కాలక్షేపము 9-45 కార్యక్రమము 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

విజయవాడ

857.1 మీటర్లు (840 కి.హెర్ట్జ్)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 వాతావరణవార్త 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 శాస్త్రీయ సంగీత 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 అధునిక శిల్పములో విదేశీయ సంప్రదాయ మున్నదా (తర్క) 7-40 పురాణ సంగీతము 7-50 బాలాప్రపంచిని 8-00 వనితాలోకం వనితాలోకపు 8-30 రేడియో వార్తా వాహిని 8-40 సుగమ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 వ్యాయామము 9-30 లలిత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్, జూన్ 10

అర్థ ప్రతినిధి పత్ర కొత్తకాలు ఒకటి నిజామాబాద్ జిల్లాలోని కోటగొండలో జూన్ 8వ తేదీన స్థాపించబడింది. హామీ పత్రం జరిగిన తరువాత ఎన్నికలు జరిగాయి. శ్రీ బన్నీలాల్ అధ్యక్షులుగానూ, శ్రీ వై. పోచయ్య కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

మినుములు	64-0-0	66-0-0
శనగలు	46-8-0	46-0-0
ఉలవలు	—	39-4-0
నెల్లము	37-0-0	44-0-0
యెల్లిగడ్డ	7-0-0	10-0-0
పాత చింతపండు	20-0-0	25-0-0
యిప్ప పలుకు	61-0-0	--
మిర్చి	140-0-0	160-0-0
చింతపండు	42-0-0	52-0-0
ఉల్లిగడ్డ	18-0-0	15-12-0
గోధుమలు	62-0-0	64-0-0
కుసుమలు	44-0-0	47-0-0
నువ్వులు	100-0-0	115-0-0
ఇలాతిపలుకు చి.	56-0-0	61-0-0
ఇలాతిపలుకు పె.	86-0-0	88-0-0
ఆముదాలు	61-4-0	—
పత్తిగింజలు	81-0-0	82-0-0
మూట 12 పేర్లు	15-14-0	-
కందిపప్పు పె.	67-0-0	70-0-0
కందిపప్పు చి.	60-0-0	64-0-0
మినప పప్పు	78-0-0	78-0-0
పెసర పప్పు	80-0-0	90-0-0
శనగ పప్పు	50-0-0	55-0-0
నిరశనగపప్పు	62-0-0	78-0-0
లంక పప్పు	50-0-0	51-0-0
ధనియాలు	48-12-0	56-4-0
యిలాతిజాయ	58-0-0	60-0-0

డబ్బు మిగల్చటానికి ప్రతేది ఇంటివద్దనే కుట్టండి



ఉషా కుట్టు యంత్రము

తయారు చేయు వారు

ధి ఫైన్ ఇంజనీరింగ్ వర్క్స్

కలకత్తా

హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు

నాథూలాల్ జీ

రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ (ఫోన్ 64115)

గల్ ఫౌండ్రీ హైదరాబాదు (ఫోన్: 51118)

ప్రతి ముఖ్యపట్టణము, జిల్లాలో ఏజెంటు

ఆంధ్రప్రదేశ్ జైళ్లశాఖ, టెండరు నోటీసు

(సంక్షిప్తము)

కింద పేర్కొన్న సెంట్రల్ జైళ్లలో కేదీలో వస్తువులు తయారు చేయు శాఖలకు అవసరమైన కేసు చెక్క, ప్రతి నూలు, పూలుమాలు, యితర ముడి పదార్థాలు సప్లయి చేయుటకై 1958 జూలై 10 న తేదీ ఉదయం 11 గంటల వరకు సీలు చేయబడిన టెండర్లు ఆయా జైళ్ల సూపరింటెండెంట్లకు స్వీకరింపబడును.

1. సెంట్రల్ జైలు, హైదరాబాదు
2. ,, వరంగల్

నిర్ణీత రుసుమును చెల్లించి పదరు జైళ్ల సూపరింటెండెంట్ల వద్ద నుండి టెండరు ఫారములు పొందవచ్చును.

పూర్తి వివరముల కొరకు ఆయా జైళ్ల సూపరింటెండెంట్లను సంప్రదించుకోవలెను.

టి.సి.యం. హసన్

జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్

ముద్రణ • ప్యాకింగ్

లేఖనము • డ్రాయింగులకు

సిర్పూరు కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డులతోసహా అన్నిరకములైన కాగితములను తయారుచేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

దిసిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

విదేశాలలో రుణాల సేకరణ

ఇండస్ట్రియల్ కార్పొరేషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11

విదేశ మారకం లోటును భర్తీ చేయటానికి, దేశంలోని పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడటానికి విదేశాలలో ఋణం సేకరించాలని ఇండియన్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

1948 వ సంవత్సరంలో 5 కోట్ల మూలధనంతో ఈ కార్పొరేషన్ స్థాపించబడినది. గత పది సంవత్సరాలలో భారతీయ పారిశ్రామిక అభివృద్ధికిగాను 58 కోట్ల రూపాయల ఋణాన్ని మంజూరుచేసినది. 18.4 కోట్ల రూపాయల మేరకు ఋణంతోటే అప్పటికే పనులు ఇంకా పరిష్కరించబడవలసి ఉన్నవి. కాందులు మూలంగా 19 కోట్ల రూపాయలను కార్పొరేషన్ సేకరించినది. ప్రభుత్వం వద్దనుంచి గూడా అప్పులు తీసుకొనడం జరిగింది.

వచ్చే రెండు సంవత్సరాలలో పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం కార్పొరేషన్ ఋణ రూపంలో హెచ్చు మొత్తాలను మంజూరు చేయవలసి ఉంటుంది.

ప్రభుత్వం నిర్వహించిన సెమినార్‌లో పాల్గొనటానికి గత నెలలో వాషింగ్టన్ వెళ్ళిన కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. వి. పిళ్ళన్, విదేశాలలో ఋణం సేకరించే అవకాశాలను గురించి విచారించినట్టు తెలుస్తున్నది. ప్రపంచ బ్యాంక్ అధ్యక్ష, ఉపాధ్యక్షులను, అభివృద్ధి ఋణ నిధి సంబంధించిన ఉన్నతాధికారులతోనూ ఆయన తర్చలు జరిపినట్టుకూడా తెలుస్తున్నది. వాషింగ్టన్ నుండి ఆయన పారిస్, లండన్ నగరాలకు వెళ్ళి ఈ విషయమై సమాలోచనలు జరిపినట్టు తెలుస్తున్నది.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 12

రాష్ట్రమంతటా వాతావరణం వేడిగా ఉన్నది. దిన ఉష్ణోగ్రతలు మామూలుకన్న హెచ్చుగా ఉన్నవి. కరీంనగర్, గన్నవరం, ఖమ్మం మెట్టు పట్టణాలలో అత్యధిక ఉష్ణోగ్రత 43 డిగ్రీలు (సెంటిగ్రేడ్) రికార్డ్ చేయబడినది. రేపు సాయంత్రం వరకు వాతావరణ సూచన: వాతావరణం పొడిగా ఉంటుంది. అంట నగరాలలో వడగాడ్పులు వీస్తాయి. వ్యవసాయ జాగ్రత్తలు సూచన: ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోనూ వాతావరణం పొడిగా ఉంటుంది

గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు

గంట్టు ఉష్ణోగ్రత 108 డిగ్రీలు. కర్నూలు ఉష్ణోగ్రత 88 డిగ్రీలు. నేటి ఉదయం 8-30 గంటలకు ఉష్ణోగ్రత 89 డిగ్రీలు.

లారీ బోల్తాపడి ఇద్దరి మరణం

వరంగల్, జూన్ 10

పంతగాని కొమరయ్య, అంకూసు అనే ఇద్దరు కూలీలు పడుకొని ఉండగా లారీ బోల్తాపడినందున మరణించారు. సర్వంపేటకు చెందిన వీరు బంగారం ఆడవినుండి వెదురు బొంగులు తెచ్చి లారీపై రూపుపై నిండుతున్నారట. స్టీరింగ్ నట్టు వదలి ఊడుపు తప్పినందున లారీ బోల్తాపడింది మరి ఇరువురు కూడా గాయపడ్డారు (స్వ వి)

టెక్నికల్ కళాశాలల ఆవశ్యకత

రాష్ట్రంలో మరికొన్ని ఆర్ట్స్ కళాశాలలను ప్రారంభించటానికి ఆయన విముఖత్వం వెల్లడించారు ఆర్ట్సు కళాశాలల నుండి ఉత్తీర్ణులైన పట్టభద్రులు నిరుద్యోగులౌతున్నారనీ, కొత్త పాలిటెక్నిక్; టెక్నికల్ కళాశాలలను ప్రారంభించటం మంచిదనీ ఆయన అన్నారు, ప్రొఫెషనల్ కోర్సులను ప్రోత్సహించగలమని గూడా ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

లండన్, జూన్ 12

భారత సోషలిస్టుపార్టీ మాజీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి సాయంత్రం ఇక్కడనుండి బ్రస్సెల్స్ వెళ్ళినారు. బ్రస్సెల్స్‌లో సమావేశమౌతున్న అంతర్జాతీయ సోషలిస్టు కౌన్సిల్ సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొంటారు:

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్నటిదినం ఇక్కడ ఇండియా హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను కలుసుకొని ఆమెతో విందు జరగించారు;

హైదరాబాద్, జూన్ 12

కేంద్రప్రభుత్వం వెలువర్చిన దేవేశ సెప్టెంబర్‌నుంచి 1957-58 లో రాష్ట్ర ప్రభుత్వం 1.17 కోట్ల రూపాయలను వినియోగించుకొన్నది.

1962 ఎన్నికలపై కమ్యూనిస్టుల పగటి కలలు

(1 వ పేజీ తరువాయి)

కులకూ, నిష్పాక్షిక పరిశీలకులకూ ఆందోళన కలిగిస్తున్నవి.

1952 లో కమ్యూనిస్టులు కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించినప్పుడు కాంగ్రెస్‌లో ఎట్టి అంతః కలహాలు చెలరేగి ఉండెనో అట్టి అంతఃకలహాలు ఇప్పుడు కాంగ్రెస్‌లో చెలరేగుతున్నవని కమ్యూనిస్టులు అంటున్నారు. 1962 లో ఈ అంతఃకలహాలు కాంగ్రెస్ ఓటమికి కారణభూతమని ఈ పరిశీలకులు, కొంతమంది కాంగ్రెస్ వాదులు గూడా భావిస్తున్నారు. ఈ వాదాన్ని సమర్థించడానికి వారు ఒక ఉదాహరణ ఇస్తున్నారు, ప్రకాశం-రంగా-సంజీవరెడ్డి కీచులాటలు 1955 ఎన్నికలకు పూర్వం అంతమైన ఈ ముగ్గురు నాయకులకూ మధ్య ఐక్యం యేర్పడినప్పుడు కాంగ్రెస్‌కు గొప్ప విజయం కలిగిందని, ఐనప్పటికీ కమ్యూనిస్టులకు చేకూరిన మొత్తం ఓట్ల సంఖ్య అదివరకు కంటె చాలా ఎక్కువగా వారు అంటున్నారు.

కాని ప్రస్తుత పరిస్థితి వేరుగాఉన్నది. ఉదాహరణకు ఆంధ్ర కాంగ్రెస్‌లో అసంతృప్తులైన ఒక ముఠావారు రాష్ట్రంలో సంచారం చేసి శ్రీ సంజీవ రెడ్డి మంత్రి వర్గానికీ, పి సి సి. నాయకత్వానికీ ప్రతికూలంగా ప్రచారం చేశారు ఈ ప్రచారం వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిష్ట దెబ్బతిన్నదనడానికి ఎట్టి సందేహమూ లేదు.

ఇంతేగాక అసంతృప్తి తెందిన ఈ ముఠావారు ఎగువ సభకు అభ్యర్థులను నిర్ణయించడంలో అధిక సంఖ్యాక వర్గం విచక్షణ చూపిందని దెప్పుతూ నూతనంగా యేర్పరచబడిన పి.సి.సి కార్యవర్గంనుంచి రాజీనామా ఇచ్చారు కాంగ్రెస్ శాసన సభ్యుల కార్యవర్గం నుంచి గూడా వారు వైదొలిగారు

ఈ పరివర్తనలు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి కోపకారణమైనవి ఐనప్పటికీ ఆంధ్ర కాంగ్రెస్ నాయకత్వంలోని పోరుపులను అంతంచేయడానికి వారు ఏమైనాచర్యతీసుకుంటారా లేదా అనేవిషయం ముందుగాని తెలియదు

ఆంధ్ర ప్రదేశ్‌లో సమస్య ద్వివిధంగా ఉన్నది ఒకటి కాంగ్రెస్‌లో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టడమూ, రెండవది కమ్యూనిజమ్ వ్యాప్తినిరోధించడము కాంగ్రెస్‌లో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టినట్లయితే కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడంలో జయం కలుగుతుందనడానికి సందేహంలేదు.

ఉత్తరోత్తరా, కాంగ్రెస్ పార్టీ జయాపజయాలుగాని, కమ్యూనిస్టు పార్టీ జయాపజయాలుగాని ఇటూ గాకుండా, అటూ గాకుండా ఊగులాడుతున్న 100 కి 9 వంతుల మధ్య తరగతి ఓటర్లపై ఆధారపడి ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవహారాలు కూలంకషంగా తెలిసినవారు అంటున్నారు.

1955 లోనూ, 1957 లోనూ ఈ మధ్య తరగతుల ఓట్లే జయాపజయాలను నిర్ణయించినవనివారు అంటున్నారు

గత మూడు ఎన్నికలను గూర్చి పరిశీలన చేస్తే ఓటర్లు రెండు పక్షాలుగా యేర్పడి ఉన్నారనీ, ఒక పక్షం వారు మరొక పక్షానికి మార్చడం కష్టమనీ తేలుతున్నది. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ వెంటనే ఈ క్రింది సమస్యలను ఎదుర్కొనవలసి ఉన్నది. (1) ప్రయత్న పూర్వకంగా మధ్య తరగతులవారి ఓటర్లను ఆకర్షించడం (2) 1952 లో జరిగినట్లుగా, పార్టీలోని కీచులాటల వల్ల కాంగ్రెస్ ఓట్లు చీలిపోకుండా చూడడం, కాంగ్రెస్ వారికి అపజయం కలిగితే వారి స్థానాన్ని కమ్యూనిస్టులు ఆక్రమించడం తథ్యం. కాంగ్రెస్ స్థానాన్ని ఆక్రమిస్తామని వారు గట్టి నమ్మకంతో ఉన్నారు.

యు. పి. ఐ.

రేవుకార్మికుల సమ్మె యత్నం

1వ పేజీ తరువాయి

సమావేశమౌనున్న అఖిల భారత రేవు కార్మికుల ఫెడరేషన్ కార్యవర్గం సభ్యులు నేటి మధ్యాహ్నం ఒక తీర్మానం చేసి సమ్మెతప్ప మరో గత్యంతరంలేదని అందులో స్పష్టంగా పేర్కొన్నారు.

సమ్మెమూలంగావర్తే పరిస్థితుల నిమిత్తం ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందనికూడా వారు హెచ్చరించారు ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నేటిమధ్యాహ్నంతో ముగిసినది

మునగాలరాజా మృతి

హైదరాబాద్, జూన్ 12

మునగాల రాజా శ్రీ ఎం. వి. రంగారావు బహదూర్ నిన్న రాత్రి ఇక్కడ ఆయన స్వగృహములో నిధనమందినారు: వయస్సు 81.

ఆయనకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్ళు, మద్రాస్ లోని రామకృష్ణ మిషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, మద్రాస్ లోని వివేకానందకళాశాల మొదలైన సంస్థలకు ఆయన ఎంతో ధన సహాయం చేశారు:

ముఖ్యమంత్రి విమర్శ

(1వ పేజీ తరువాయి)

ఎగువ సభ నాయకుడుగా నామినేట్ చేయవచ్చునని తెలిసిన తరువాత, శ్రీ రాజగారిని ఎగువ సభకు పంపే అలోచన విరమించుకొన్నామనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అసెంబ్లీ, ఎగువ సభలు రెండూ ఒకేసారి సమావేశమౌతాయనీ, కొందరు మంత్రులు ఎగువసభలో పాల్గొంటారనీ, అయితే వారు వోటింగ్‌లో మాత్రం పాల్గొనటానికి వీలుండదని ముఖ్యమంత్రి అన్నారు.

అభ్యర్థుల నియామకం

ఎగువ సభకు నిర్ణయించబడిన కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం గ్రూపుల పద్ధతిపై జరగలేదనీ, కేవలం వ్యక్తుల అర్హతలను, యోగ్యతలను దృష్టిలో ఉంచుకొనే అభ్యర్థులను నిర్ణయించటం జరిగిందనీ ముఖ్యమంత్రి అన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయించిన అభ్యర్థులలో పెక్కుమంది పేరుమోసిన కాంగ్రెస్ వాదులనీ; ప్రస్తుతం రాజకీయ రంగానికి దూరంగా ఉన్నప్పటికీ, ఒకప్పుడువారు దేశానికి అపార సేవ చేసినవారేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సంకుచిత గ్రూపు పద్ధతులపై నిర్ణయాలు జరిగినవన్న విమర్శలను ఆయన ఖండించారు. ఉదాహరణకు వెనుకబడిన తరగతులకుచెందిన శ్రీ పరకు రామ్ నాయుడు ప్రముఖ వ్యక్తి ఆంధ్రనుంచి నిర్ణయించబడిన అభ్యర్థి నుల విషయంకూడా ఇంతే. గ్రూపు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వీరందరినముందే సెలక్టు చేశామనటం అబద్ధం. నిజానికి, నామినేషన్లు దాఖలు పరచటానికి వారిని పిలిగ్రాములు ఇచ్చి పిలిపించవలసివచ్చింది. వారు తనను సమర్థించేవారా కాదా అన్న విషయం ఎన్నడూ తన ఆలోచనలోకి రాలేదని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు,

రాజీనామాల ఉదంతం

వ్యతిరేకవర్గం వారు లెజిస్లేచర్ పార్టీకి సంబంధించినంత వరకు, తమ రాజీనామాలను సరాసరి కాంగ్రెస్ అధ్యక్షునికే పంపి తనకు వాటి ప్రతులను మాత్రం పంపటంపట్ల ఆయన తీవ్ర ఆక్షేపణను వ్యక్త పరిచారు కాంగ్రెస్ కార్యవర్గానికి సమర్పించిన రాజీనామాలుకూడా కాంగ్రెస్ అధ్యక్షునికే పంపి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షునికి వాటి ప్రతులను మాత్రమే పంపటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. వీరందరి తాత్పర్య సంతకం చేసినవారిలో ఒకరు పంపిన రాజీనామా పత్రం కాంగ్రెస్ అధ్యక్షునికి చేరకముందే ఈ విషయం పత్రికలలో ప్రకటించవలసి నందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆశ్చర్యపడినదనీ, ఈ రాజీనామాల సమర్పణ పద్ధతి పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన నియమావళికి ఎంత మాత్రం అనుగుణ్యంగా లేదని ఆయన అన్నారు.

రాజీనామాలేఖ ఒకరిచే మాత్రమే సంతకం చేయబడినది కనుక ఆ లేఖను తాను ఖాతరు చేయదలచుకోలేదని ముఖ్యమంత్రి అన్నారు,

పార్టీ నాయకుడుగా తాను చేసే నిర్ణయాలను బలపరచటం పార్టీ సభ్యులకు విధాయకం కనుక, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమించే ముందు వారి అనుమతి పొందనవసరంలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఇదే ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గమైతే వారు ఎన్నుకోబడి ఉండేవారుకాదని, ఇవి నామినేషన్లుకనుక, విశాలదృక్పథంతో జరుగవలసినవికనుక వారిని నియమించటం జరిగిందనిముఖ్యమంత్రి అన్నారు,

అసంతృప్తివర్గాలు తమరాజీనామాలను, అభ్యర్థుల జాబితాతో ముడిపెట్టడంపట్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించారు. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమన్నారాయణ అన్నట్టు రాజీనామాలు చేరేవాటికి అభ్యర్థులనిర్ణయం పూర్తికాలేదనీ, అభ్యర్థుల జాబితాలో అధ్యక్షుడు రంగారెడ్డ ఢిల్లీ చేరేవాటికి అభ్యర్థుల నిర్ణయంపట్ల ఆక్షేపణ వ్యక్తపరుస్తూ రాజీనామాలు పంపబడినవని ఆయన అన్నారు. అభ్యర్థులుగా నిర్ణయించబడిన వారు అందుకు అర్హులని ఆయన అన్నారు. అభ్యర్థులలో ఒకరైన శ్రీ విలియం మిషన్ స్కూలులో ఉపాధ్యాయుడనీ, ఆయన 1956వ సంవత్సరంనుంచి ఖాదీ ధరిస్తున్నారనీ, ఆయన తిల్లాలోర్డు సభ్యుడనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. కొన్ని నెలలుగా తమను గురించి ప్రచారం చేసుకొంటున్న వ్యక్తులను నిర్ణయించనందుకు తనను విమర్శించటం తగదనికూడా ఆయన అన్నారు

నామినేషన్లు

నామినేటు చేయబడే 12మంది కాంగ్రెస్ వాదులై ఉండరాదన్న వాదాన్ని అంగీకరించ జాలనని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు. డాక్టర్లు, శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలు ఉంటారు. వారికి కొంత రాజకీయానుభవం ఉండవచ్చు రాజకీయాలతో ప్రమేయం లేకుండా

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad. Editor:E.S. Subrahmanyam

తిరుగుబాటుదార్ల కొనఊపిరి స్థితి

తూర్పు ఇండోనీషియాలో మెనాండో నలువైపుల ప్రభుత్వ దళాలు

జకార్తా, జూన్ 12

తూర్పు ఇండోనీషియాలో తిరుగుబాటుదార్ల ప్రధాన కీలకస్థాన మెనాండో నగరాన్ని ప్రభుత్వ దళాలు చుట్టుముట్టినట్టు, ఉత్తర సెలెబస్‌లో తిరుగుబాటుదార్ల ఆధీనంలో ఉన్న అనేక దీవులను ఆక్రమించుకొన్నట్టు అధికారికంగా నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించబడినది. మెనాండో నగరానికి 80 మైళ్ల దూరంలో ఉన్న టూలోటి యోవిమానాశ్రయాన్ని ప్రభుత్వ దళాలు వశపర్చుకొన్నట్టు కూడా ప్రకటించబడినది.

ఆజాద్ సమాధి వద్ద ఉద్యాన వనానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 12

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సమాధి చేయబడిన చోట త్వరలోనే ఒక అందమైన ఉద్యానవనం అభివృద్ధి చేయబడవచ్చునని తెలుస్తున్నది న్యూఢిల్లీలో జమ్మూ మసీదుకు ఎదురుగా ఉన్న ఉరుదూ పార్కులో ఆయన సమాధి చేయబడ్డాడు.

ఉద్యానవనానికి సంబంధించిన డిజైన్, నమూనాలు సిద్ధం చేయబడ్డాయట.

గుంటూరు, జూన్ 12

వడదెబ్బ ఫలితంగా నిన్న గుంటూరులో ఇద్దరు మరణించారు. దిన ఉష్ణోగ్రత 118 డిగ్రీల వరకు జరిగినది ఎండ వల్లనిస్త్రీణకు లోనైనా పెక్కుమందికి స్థానిక ఆస్పత్రులలో చికిత్స చేయబడినది. పగలంతా ప్రజలు ఇండ్లలోనే ఉండి పోవటంవల్ల నగరం నిర్మానుష్యంగా కనిపిస్తున్నది.

తన పనిలోమాత్రమే సిమగ్నుడైన ప్రొఫెసరు, ప్రచారంగంలోకూడా పాత్ర వహించే శాస్త్రజ్ఞుడు, వీరిద్దరిలో ఎవరినో ఒకరిని నిర్ణయించవలసివచ్చినపుడు ప్రచారంగంలో అనుభవమున్న వ్యక్తికే ప్రాధాన్యత ఇస్తాం.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులైన ప్రజాపార్టీ సభ్యులు తన ఇష్టానుసారం పోటీ చేసుకొనవచ్చునని ఆయన అన్నారు.

పురజనుల కోరికపై నేడు 2-30 గంటలకు మ్యాటినీతో ప్రారంభం

మోడరన్ థియేటర్స్‌వారి

ఆలీబాబా 40 దొంగలు

(పూర్తి రంగులలో చిత్రం)

భానుమతి, వహీదా, తంగవేలు, ఎం. జి. రామచంద్రన్

చిత్ర — సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-00

(Cima) — పూర్ణా రిలీజ్ —

ఉభయ నగర ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న మేటి చిత్రం

శివశక్తి ఫిలిమ్స్ వారి

నాగ్‌లోక్

నిరూపరాయ్, సహమోడక్, తివారి, కృష్ణకుమారి

దర్శకుడు: బాబూభాయ్ మిస్త్రీ సంగీతం: రామ్‌లాల్ హీరాపన్నా

ప్రభాత్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30

(Trupix) — విజయ రిలీజ్ —

జయప్రదమైన 8వ సంయుక్త వారం

కాశీనాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీరామాంజనేయయుద్ధం

తారాగణం:

శ్రీరంజని, సంధ్య, అమర్‌నాథ్, హేమలత, రాజబాబు, ముక్కామల, రఘురామయ్య, శర్మ, కాంతారావు, జేవీరమణ

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు: 8-20, 6-15, 9-30

(Trupix) — మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ —

కీ॥ శే॥ అమియా చక్రవర్తి నిర్మించిన అఖిల చిత్రం... ఒక స్త్రీ ప్రేమ కృతజ్ఞతలకు సంబంధించిన గాథ...

అమియా చక్రవర్తి నిర్మించిన కర్పూర్ పుత్లి

తారాగణం: వైజయంతీమాల, బలరాజ్ సాహ్నీ, కమలా లక్ష్మణ్, జవహర్ కౌల్, పీలా కుమారి, ఆగా

దర్శకులు: అమియా చక్రవర్తి, నితిన్ బోసు సంగీతం: శంకర్ జైకిషన్

తళతళలో మీ అభిమాన థియేటర్లలో విడుదల!

Trupix — రూపమ్ పిక్చర్స్ రిలీజ్ —

నేడు మధ్యాహ్నం 3-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

సినోలైట్ పిక్చర్స్ వారి

చార్ బాజ్

నటీనటులు: శశికళ, కె. ఎన్. సింగ్, ఎస్. వి. రంగారావు, రేలంగి, శివరావు, దర్శకత్వం: ఎస్. ఎస్. బాలన్ సంగీతం: చిత్రగుప్త

అశోక్ - హైదరాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

ఆరోరా పిక్చర్స్ వారి

రాగిణి

నటీనటులు: అశోక్ కుమార్, కిషోర్ కుమార్, నిమ్మీ, జగదీప్,

రచయిత, దర్శకుడు: రాజాఖాన్ సంగీతం: ఓ. పి. నయ్యర్

జమురుద్ మహల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) — ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్ —

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి

వీర ప్రతాప్

శివాజీ గణేశన్, పద్మిని, కన్నాంబ, నంబియార్, రాగిణి, పొట్టెల్

దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు. 2-30, 6-00, 9-30

రాజరాజేశ్వరి—వరంగల్

(Trupix) — నవయుగ రిలీజ్ —